


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 227 | శనివారం 22 - 08 -2026 | పేజీలు : 12 | వెల-3


**కాకరేపుతున్న సురేఖ కూతురు సుష్మిత వ్యాఖ్యలు**



# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు అందుకే అనుమతి ఇవ్వలేదు..



**రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు ఎంఈఏ అనుమతి నిరాకరణ**

**పర్యటన కార్యక్రమం హోదాకు, ఉద్దేశానికి తగినట్లు లేదని కేంద్రం స్పష్టీకరణ**

**విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడి**

**అమెరికా పర్యటనను రద్దు చేసుకోవాల్సి వచ్చిందని సీఎంవో ప్రకటన**

**ప్రస్తుతం లండన్‌లో ఉన్న రేవంత్ రెడ్డి**

2



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదిత అమెరికా పర్యటనకు అనుమతి ఎందుకు ఇవ్వలేదో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శుక్రవారం స్పష్టం చేసింది.

# ధర్మపురి అర్వింద్ అతితెలివిని ప్రదర్శిస్తూ మాట్లాడుతున్నారు

- దేశ వ్యతిరేక శక్తులను కలవడానికే రేవంత్ విదేశీ పర్యటనలకు వెళ్లారన్న అర్వింద్
- కేంద్ర ప్రభుత్వ అనుమతితోనే విదేశీ పర్యటనలకు వెళ్లారన్న శ్రీనివాస్
- తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవని వ్యాఖ్య



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలపై విమర్శలు చేస్తున్నారంటూ నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ అధికారిక అనుమతు లతోనే ముఖ్యమంత్రి పర్యటనకు వెళ్లారని, దాన్ని కూడా రాజకీయం చేయడం బీజేపీ నేతల దిగజారు డుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. లండన్‌లోని ప్రముఖ విద్యా సంస్థలు, క్రీడా ప్రాంగణాలను సంద ర్శించి తెలంగాణకు ఉపయోగపడే ప్రమాణాలను సీఎం పరిశీలిస్తుంటే బీజేపీ మిగతా2లో

# తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

- బంగాళాఖాతంలో ఏర్పడిన మరో అల్పపీడనం
- తెలంగాణాలోని 16 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- ఏపీలోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు
- కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వానలు



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురు స్తాయని వాతావరణ శాఖ వెల్లడించిం ది. దీని ప్రభావం కారణ ంగా తెలంగాణలో నెల మిగతా2లో

# షావుకారు జానకి మరణం

## సినీ ప్రముఖుల నివాళులు..



ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా శు క్రవారం మధ్యాహ్నం కన్నుమూశారు. పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా షావుకారు జానకికి నివాళు లు అర్పిస్తున్నారు. ఆమె కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు. షావుకారు జానకి సేవలు చిరస్మరణీయం: చిరంజీవి షావుకారు జానకి మరణంపై మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ‘ ప్రముఖ నటి, మిగతా2లో

# తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం అరుదైన పాదయాత్రే నిదర్శనం.!

తెలంగాణ రాజకీయాల్లో మరో అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి నిరంతరం శ్రమించే జననేత, గులాబీ బాస్ కేసీఆర్ పై తెలంగాణ ప్రజలకున్న అభిమానం సాటిలేనిది. 2







## చక్కెర ధరలకు కళ్లెం..

**10 లక్షల టన్నుల చక్కెర దిగుమతికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్.!**

ప్రస్తుత చక్కెర ధరల పెరుగుదలకు అనేక కారణాలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతోంది. వాటిలో ఊహించిన దానికంటే తక్కువ దేశీయ చక్కెర ఉత్పత్తి, పండుగ సీజన్‌కు ముందు పెరిగిన డిమాండ్, చెరకు 12లో

# తెలంగాణలో భూములకు రికార్డు ధర





తెలంగాణలో భూముల ధరలకు రెక్కలొ స్తున్నాయి. రికార్డు స్థాయిలో ధర లు పలుకుతుండటం అందరిని ఆశ్చ ర్యానికి గురి చేస్తోంది. హైదరాబా ద్‌లోని రాయదుర్గంలో ఎకరం భూమి ఏకంగా 264 కోట్లు పలికింది. దీంతో ఇప్పుడు రియల్ ఎస్టేట్‌లో చర్చనీయాంశంగా మారింది. ఇంత ధర పలుకడం ఇది రికార్డుతెలంగాణలో భూముల ధరలు రికార్డు స్థాయిలో పలుకుతున్నాయి. హైదరాబాద్‌లోని రాయయదుర్గంలో ఎకరం భూము ధర వింటే మీరే షాకవుతారు.అక్షరాల 264 కోట్ల రూపాయలు. ఇప్పుడు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో మరోసారి భూముల ధరలు రికార్డు స్థాయికి చేరాయి. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్





# మంత్రి కొండా సురేఖపై సొంత పార్టీ నేతల తిరుగుబాటు..!

**సీఎం వచ్చాకే స్పందిస్తానన్న సుస్మిత పటేల్**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి తీవ్ర రూపం దాల్చాయి. మంత్రి కొండ సురేఖతో పాటు ఆమె కుమార్తె సుస్మిత పటేల్‌పై సొంత పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక రాజకీయ పరిణామాలు, మిగతా2లో

# పోలీస్ స్టేషన్ ముందు రాహుల్ గాంధీ ధర్నా..



- పెల్లెట్ గన్ బాధితుడితో పోలీస్ స్టేషన్‌కు రాహుల్ గాంధీ
- ఎఫ్ఐఆర్ కోసం సీనియర్ పోలీస్ అధికారి కార్యాలయం ముందు ధర్నా
- జులై 20 నిరసనల్లో పెల్లెట్లు తగిలాయని యువకుడి ఆరోపణ
- పెల్లెట్ గన్స్ వాడలేదని ఢిల్లీ పోలీసుల వాదన

# కబ్జాకోరులకు మల్కాజ్‌గిరి మహిళా సీపీ షాక్..





**హైదరాబాద్‌లో 80 ఏళ్ల వృద్ధురాలి భూమికి రక్షణ**

**రూ.40 కోట్ల విలువైన స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నం**

**మల్కాజ్‌గిరి సీపీ సుమతిని ఆశ్రయించిన వృద్ధురాలు**



# సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

- రాయదుర్గం పాన్ మక్తా భూముల వేలంపై జోక్యానికి సుప్రీంకోర్టు నిరాకరణ
- వేలాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
- గచ్చిబౌలి భూములకు, ఈ భూములకు సంబంధం లేదన్న తెలంగాణ ప్రభుత్వం
- ఏవైనా అభ్యంతరాలుంటే హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచన

తెలంగాణలోని రాయదుర్గం పాన్ మక్తా భూముల వేలం ప్రక్రియలో జోక్యం చేసుకోవడానికి సుప్రీం కోర్టు నిరాకరించింది. ఈ వేలాన్ని నిలిపివే యాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయ ఓస్థానం కొట్టివేసింది. ఏవైనా అభ్యంతరాలు ఉంటే హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య మిగతా2లో

# హైకోర్టులో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ..





తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. దీంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు న్యాయస్థానం తెలిపింది. పార్టీ మిగతా2లో

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు అందుకే అనుమతి ఇవ్వలేదు..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదిత అమెరికా పర్యటనకు అనుమతి ఎందుకు ఇవ్వలేదో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శుక్రవారం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి హోదాకు, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా కార్యక్రమం లేదని భావించడంతో అమెరికా పర్యటనకు రాజకీయ అనుమతి నిరాకరించినట్లు ఎంఈఏ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. ముఖ్యమ ంత్రులు, ఇతర ప్రముఖుల విదేశీ పర్యటనలకు రాజకీయ అనుమతి ఇచ్చే ముందు వారి కార్యక్రమా లను మంత్రిత్వ శాఖ పరిశీలిస్తుందని జైస్వాల్ చెప్పారు. సంబంధిత పదవికి, పర్యటన ఉద్దేశానికి తగిన ట్లుగా కార్యక్రమం ఉండాలని స్పష్టం చేశారు. రేవం త్ రెడ్డి అమెరికా పర్యటన విషయంలో ఆ ప్రమా ణానికి అనుగుణంగా కార్యక్రమం లేదని, అందుకే రాజకీయ అనుమతి ఇవ్వలేదని తెలిపారు. బ్రిటన్ పర్యటనకు మాత్రం అనుమతి ఇచ్చినట్లు గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రస్తుతం లండన్‌లో ఉన్నారు. అక్కడి నుంచి అమెరికా వెళ్లి ఆగస్టు 30న హైదరా బాద్ చేరుకోవాల్సి ఉంది. అయితే అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంతో ఆయన ముందే హైదరాబాద్ చేరుకోనున్నారు. అమెరికా పర్యటనలో ఆయన 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందంతో కలిసి పెట్టుబడిదారులను కలవాల్సి ఉన్నట్లు తెలంగాణ సీఎంవో వెల్లడించింది. ఈ పర్యటనకు రాజకీయ కోణంలో అనుమతి నిరాకరించడంతో పర్యటనను రద్దు చేసుకోవాల్సి వచ్చిందని తెలిపింది.

# సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

తెలంగాణలోని రాయదుర్గం పాన్ మక్తా భూముల వేలం ప్రక్రియలో జోక్యం చేసుకోవడానికి సుప్రీం కోర్టు నిరాకరించింది. ఈ వేలాన్ని నిలిపివే యాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయ ఓస్థానం కొట్టివేసింది. ఏవైనా అభ్యంతరాలు ఉంటే హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిం ది. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరే షన్ (టీజీఐఐసీ) రాయదుర్గం పాన్ మక్తాలోని సుమా రు 11 ఎకరాల భూమిని వేలం వేసేందుకు నోటిఫి కేషన్ విడుదల చేసింది. ఎకరాకు కనీస ధరను రూ.175 కోట్లుగా నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ జువ్వాడి ప్రణయ సింహారావు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది నీరజ్ కిషన్ కౌల్ వాదనలు వినిపిస్తూ, గతంలో కంచ గచ్చిబౌలిలోని భూముల వేలాన్ని సుప్రీంకోర్టు నిలిపివేసిందని, ప్రస్తుతం ప్రభుత్వం అవే రక్షిత భూములను వేలం వేసేం దుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అయితే, తెలం గాణ ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయ వాది అభిషేక్ సింఘ్వి ఈ ఆరోపణలను తోసిపుచ్చా రు. పిటిషనర్ కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన వాదించారు. ప్రస్తుతం వేలానికి ఉంచిన రాయదుర్గం భూములకు, గతంలో స్టే ఇచ్చిన కంచ గచ్చిబౌలి భూములకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ రెండు ప్రాంతాల మధ్య దాదాపు 5 కిలోమీటర్ల దూరం ఉందన్న విషయాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాయదుర్గం భూముల వేలం ప్రక్రియకు మార్గం సుగమమైంది.

# ధర్మపురి అర్వింద్ అతితెలివిని ప్రదర్శిస్తూ మాట్లాడుతున్నారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలపై విమర్శలు చేస్తున్నారంటూ నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ అధికారిక అనుమతులతోనే ముఖ్యమంత్రి పర్యటనకు వెళ్లారని, దాన్ని కూడా రాజకీయం చేయడం బీజేపీ నేతల దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. లండన్‌లోని ప్రముఖ విద్యా సంస్థలు, క్రీడా ప్రాం గణాలను సందర్శించి తెలంగాణకు ఉపయోగ పడే ప్రమాణాలను సీఎం పరిశీలిస్తుంటే బీజేపీ నాయ కులకు కడుపునొప్పి ఎందుకని ఆయన ప్రశ్నించారు. అర్వింద్ అతితెలివి ప్రదర్శిస్తూ "భారత వ్యతిరేక శక్తులను కలవడానికే సీఎం వెళ్లారు" అని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. 2014 నుంచి ప్రధాని నరేంద్ర మోదీ 103 విదేశీ పర్యటనలు చేసి 82 దేశాలు తిరిగారని గుర్తుచేసిన ఆది శ్రీనివాస్, ప్రధాని కూడా పనిలేక తిరిగారా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి తన మూడేళ్ల పాలనలో కేవలం రెండుసార్లు దావోస్‌కు, ఒకసారి అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలకు మాత్రమే వెళ్లారని వివరిం చారు. ఏదో రకంగా తెలంగాణలో అధికారంలోకి వస్తామన్న అర్వింద్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ... అక్రమ మార్గాల్లో అధికార ంలోకి రావడం వారికి అలవాటేనని ఆయన ఒప్పుకు ంటున్నారని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవని, ప్రభుత్వం జోలికి వస్తే తోకలు కత్తిరించి తాట తీస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీఆర్ఎస్, బీజేపీలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపిస్తూ, "ఏ విధంగానైనా అధికారంలోకి వస్తాం" అన్న అర్వింద్ వ్యాఖ్యలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.

# షావుకారు జానకి మరణం

షావుకారు జానకి మరణంపై మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ' ప్రముఖ నటి, పద్మశ్రీ షావుకారు జానకి ఇకలేరనే వార్త ఎంతో బాధ కలిగించింది. 'షావుకారు' చిత్రంతో మొదలైన ఆమె సుదీర్ఘ సినీ ప్రస్థానం తెలుగు, తమిళంతో పాటు పలు భాషల్లో దాదాపు ఏడు దశాబ్దాలపాటు కొనసాగింది. వైవిధ్యమైన పాత్రలకు తన సహజమైన నటనతో ప్రాణం పోసి, ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న గొప్ప నటి ఆమె. భారతీయ చిత్ర పరిశ్రమకు ఆమె అందించిన సేవలు చిరస్మరణీయం. షావుకారు జానకి గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అని అన్నారు.

**ఆ పాత్రలు ఎప్పటికీ జ్ఞాపకాల్లో నిలిచిపోతాయి: జూనియర్ ఎన్టీఆర్**

జూనియర్ ఎన్టీఆర్ స్పందిస్తూ.. 'తెలుగు, భారతీయ సినీ రంగంలో తనదైన ముద్ర వేసిన షావుకారు జానకి మరణవార్త ఎంతో బాధ కలిగించింది. జానకి సినీ ప్రయాణం, ఆమె పోషించిన పాత్రలు ఎప్పటికీ మన జ్ఞాపకాల్లో నిలిచిపోతాయి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి' అని పేర్కొన్నారు.

**తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ స్పందిస్తూ..**

'తన అద్వితీయమైన నటనతో ఎన్నో తరాల ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి అనారోగ్యంతో కన్నుమూశారనే వార్త నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి, వేదనకు గురిచేసింది. చిత్ర పరిశ్రమలో 70 ఏళ్లకు పైగా ప్రయాణించి, లెక్కలేనన్ని పాత్రలకు జీవం పోసిన ఆమె కళా సేవ ఎల్లప్పుడూ కొనియాడదగినది. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ వంటి వివిధ భాషా చిత్రాలలో నటించి రికార్డు సృష్టించడంతో పాటు.. పద్మశ్రీ, కలైమామణి, నంది అవార్డులతో సహా పలు పురస్కారాలను అందుకున్న షావుకారు జానకి మరణం సినీ రంగానికి తీరని లోటు' అని అన్నారు.

## మంత్రి కొండా సురేఖపై సొంత పార్టీ నేతల తిరుగుబాటు..!

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి తీవ్ర రూపం దాల్చాయి. మంత్రి కొండ సురేఖతో పాటు ఆమె కుమార్తె సుస్మిత పటేల్‌పై సొంత పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక రాజకీయ పరిణామాలు, పార్టీ అంతర్గత విషయాలలో వారి వ్యవహార శైలిపై అసంతృప్తితో ఉన్న కాంగ్రెస్ నేతలు మీడియా సమావేశం ఏర్పాటు చేసి బహిరంగంగానే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం కలకలం రేపుతోంది. మరోవైపు ఈ వివాదంపై స్పందించిన కొండ సురేఖ కుమార్తె సుస్మిత కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం తలెత్తిన వివాదాలు, నేతల వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రాష్ట్రానికి వచ్చిన తర్వాతే నేరుగా మాట్లాడతానని ఆమెస్పష్టం చేశారు. సీఎంతో సమావేశమయ్యే వరకు ఎలాంటి వ్యాఖ్యలు చేయబోనని వెల్లడించారు. స్వపక్ష నేతల తీవ్ర వ్యాఖ్యలు, దానికి ప్రతిగా వినిపిస్తున్న వాదనలతోఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ రాజకీయం తీవ్ర వేడెక్కింది.

# తెలంగాణలో భూములకు రికార్డు ధర..

నిర్వహించిన భూముల ఆన్‌లైన్ వేలంలో రాయదుర్గం ప్రాంతంలో ఎకరం భూమి ఏకంగా రూ.264 కోట్లకు అమ్ముడుపోయింది. ఈ మేరకు TGIIC ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో హైదరాబాద్‌లో అత్యంత ఖరీదైన భూము ల వేలంలో ఇది మరో రికార్డుగా నిలిచింది. టీజీఐఐసీ భూముల వేలానికి భారీ స్పందన లభించింది. టీజీ ఐఐసీలో ఎకరం భూమి ఇంత ధర పలకడం రికార్డు అనే చెప్పాలి.రాయదుర్గంలోని సర్వే నంబర్ 83/1లో పాన్‌మక్తా ప్రాంతానికి చెందిన మొత్తం 5.25 ఎకరాల భూమిని TGIIC ఆన్‌లైన్ వేలానికి పెట్టింది. ఈ భూమికి ఎకరాకు కనీస ధరను రూ.175 కోట్లుగా అధికారులు నిర్ణయిం చారు. వేలంలో పాల్గొనే బిడ్డర్లకు రూ.10 కోట్ల డిపాజిట్ మొత్తాన్ని నిర్దేశించారు. భారీ విలువ కలిగిన భూమి కావడంతో పలు రియల్ ఎస్టేట్ సంస్థలు వేలంలో పోటీపడి బిడ్లు దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఎకరాకు రూ. 264 కోట్ల చొప్పున లెక్కగడితే ఈ స్థలం మొత్తం విలువ రూ. 1,386 కోట్లకు చేరింది. ఇదే ప్రాంతంలో మూడు నెలల క్రితం నిర్వహించిన వేలంలో ఎకరం భూమి రూ.237 కోట్ల ధర పలికినట్లు సమాచారం. తాజాగా ఆ రికార్డును అధిగమిస్తూ రూ.264 కోట్ల ధర నమోదవడం హైదరాబాద్ పశ్చిమ ప్రాంతంలోని రియల్ ఎస్టేట్ డిమాం డ్‌కు సంకేతంగా మారింది.ఐటీ కారిడార్‌కు సమీప ంలో ఉన్న రాయదుర్గం, పాన్‌మక్తా ప్రాంతాల్లో వాణిజ్య, కార్యాల య, మిశ్రమ వినియోగ అభివృద్ధికి భారీ డిమాండ్ ఉండట మే ఈ స్థాయి ధరలకు కారణంగా రియల్ ఎస్టేట్ వర్గాలు భావిస్తున్నాయి. TGIIజభూముల వేలంలో నమోదైన తాజా రికార్డు ధరతో హైదరాబాద్ భూముల మార్కెట్‌లో మరోసారి చర్చ మొదలైంది. ఈ భూమిని ఎవరు కొన్నారో తెలుసా..? ఎకరం భూమి ఇంత ధర పలుకడం, దీనిని ఎవరు కొన్నారనేదానిపై చర్చనీయాంశమైంది. రంగారెడ్డి జిల్లా రాయదుర్గం ప్రాంతంలో ఉన్న ఈ అత్యంత విలువైన స్థలాన్ని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ 'మీచీ రియాల్టీస్' పోటీపడి వేలంలో దక్కించుకుంది. నగరంలో రియల్ ఎస్టేట్ రంగానికి ఎంత డిమాండ్ ఉందో తెలిసిపోతుంది.

## తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం అరుదైన పాదయాత్రే నిదర్శనం.!

కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ సామాన్యులు సైతం స్వచ్ఛందంగా కదిలివస్తున్న వైనం రాష్ట్రవ్యాప్తంగా అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. అదిలాబాద్ జిల్లా వాంకిడికి చెందిన ఆటో డ్రైవర్ తిరుపతి, కార్మికుడు శంకర్ ల ఉదంతం ఇందుకు తాజా నిదర్శనం. కేసీఆర్ మళ్ళీ సీఎం పీఠంపై కూర్చోవాలనే ఏకైక లక్ష్యంతో వారు సాగించిన సాహసయాత్ర అసాధారణమైనది. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి చేరుకోవడానికి వారు ఏకంగా 300 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టారు. ఎండను, వడగాల్పులను లెక్కచేయకుండా, 11 రోజుల పాటు రోజుకు సగటున 25 కిలోమీటర్ల చొప్పున కాలినడకన ప్రయాణించి వారు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఒక సామాన్య ఆటో డ్రైవర్, కార్మికుడు తమ దైనందిన బతుకుపోరాటాన్ని పక్కన పెట్టి, కేవలం రాష్ట్ర భవిష్యత్తు కోసం, కేసీఆర్ నాయకత్వం మళ్ళీ రావాలని ఇంత దూరం పాదయాత్ర చేయడం తెలంగాణ ప్రజల గొంతుకలో కేసీఆర్ పై ఉన్న అపారమైన నమ్మకానికి అద్దం పడుతోంది. ఎర్రవల్లి చేరుకున్న ఆ ఇద్దరు వీరులను కేసీఆర్ సాదరంగా ఆహ్వానించారు. వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ, వారిలో ఆత్మస్థైర్యం నింపారు. ప్రజా సమస్యలపై నిరంతరం తపించే కేసీఆర్ గొప్ప మనసుకు, సామాన్యుల పట్ల ఆయన చూపించే ఆప్యాయతకు ఈ కలయిక మరో ప్రతీకగా నిలిచింది. తెలంగాణ నేల పునరుజ్జీవనం పొందాలన్నా, రాష్ట్రం మళ్ళీ ప్రగతి పథంలో పరుగులు పెట్టాలన్నా అది కేసీఆర్ తోనే సాధ్యమని రాష్ట్ర ప్రజలు మరోసారి గట్టిగా విశ్వసిస్తున్నారు. ఆప్యాయతలను పంచుతూ, ప్రజాక్షేమమే ఊపిరిగా సాగుతున్న కేసీఆర్ నాయకత్వం కోసం తెలంగాణ ప్రజల గుండెలు ఎంతగా పరితపిస్తున్నాయో ఈ చారిత్రక పాదయాత్ర స్పష్టం చేస్తోంది!

## కబ్జాకోరులకు మల్కాజ్‌గిరి మహిళా సీపీ షాక్..

హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో 80 ఏళ్ల ఓ వృద్ధురాలు భూకబ్జాదారుల చెర నుంచి తన రూ. 40 కోట్ల విలువైన ఆస్తిని దక్కించుకున్నారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ (సీపీ) సుమతి చొరవతో ఆమెకు సకాలంలో న్యాయం చేకూరింది. రాజకీయ ఒత్తిళ్లను సైతం లెక్కచేయకుండా నిందితులపై కఠినంగా వ్యవహరించి, వృద్ధురాలికి బాసటగా నిలిచిన సీపీపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. మల్కాజ్‌గిరి ప్రాంతానికి చెందిన సదరు మహిళకు సుమారు రూ. 40 కోట్ల విలువైన ఖాళీ స్థలం ఉంది. దశాబ్దాలుగా ఆ భూమి ఆమె స్వాధీనంలోనే ఉన్నప్పటికీ, ఇటీవల కొందరు భూకబ్జాదారులు ఆ ఆస్తిపై కన్నేశారు. అక్రమంగా స్థలంలోకి చొరబడి, అది తమదేనంటూ సదరు వృద్ధురాలిని భయభ్రాంతులకు గురిచేశారు. ఈ క్రమంలో బాధిత మహిళ ధైర్యంతో మల్కాజ్‌గిరి సీపీ సుమతిని ఆశ్రయించారు. తన భూమికి సంబంధించిన అన్ని దస్తావేజులను సమర్పించి, న్యాయం చేయాలని ఆమెను అభ్యర్థించారు. వృద్ధురాలి ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన సీపీ సుమతి, సమగ్ర విచారణకు ఆదేశించారు. రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, ఆ భూమి బాధితురాలిదేనని ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే, ఈ వ్యవహారంలో అధికార పార్టీకి చెందిన కొందరు ప్రజాప్రతినిధుల ద్వారా కబ్జాదారులు ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. అయినప్పటికీ సీపీ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా, ఆ స్థలం తమదేనని వాదిస్తున్న వారిని పిలిపించి ఆధారాలు సమర్పించాలని ఆదేశించారు. వారు సరైన పత్రాలను చూపలేకపోవడంతో, ఆ భూమి వృద్ధురాలిదేనని అధికారులు తుది నిర్ధారణకు వచ్చారు. కోట్లాది రూపాయల విలువైన తన ఆస్తి తిరిగి దక్కడంతో ఆ వృద్ధురాలు హర్షం వ్యక్తం చేశారు. సీపీ సుమతి ప్రదర్శించిన చొరవను, వృత్తిపరమైన నిబద్ధతను స్థానికులు కొనియాడుతున్నారు. భూకబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## హైకోర్టులో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ..

పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ తరఫు న్యాయవాదులు హైకోర్టులో వాదనలు వినిపించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఆయా ఎమ్మెల్యేలు ప్రచారం చేసిన వీడియోలను న్యాయస్థానానికి సమర్పించారు. అభివృద్ధి కోసం మాత్రమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంటున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు కోర్టుకు తెలియజేశారు. ఏఐసీసీ అధికారిక కార్యక్రమాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేలు పాల్గొన్నారని, వీరి వీడియోలు ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ప్రసారం అయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని.. జాతీయ జెండాగా చెబుతున్నారని, జాతీయ జెండాలో అశోక చక్రం ఉంటుందని గండ్ర మోహన్ రావు.. కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే దానం నాగేందర్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికై, ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతూనే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేశారని కోర్టుకు వివరించారు. పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు. ప్రధాన పత్రికలు, టీవీ ఛానళ్లలో ప్రసారమైన వార్తా కథనాలు, వీడియోలను కూడా బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు న్యాయస్థానం ముందు ఉంచారు. ఇరుపక్షాల వాదనలు పూర్తవడంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు హైకోర్టు పేర్కొంది.

## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన..

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావం కారణంగా తెలంగాణలోా ఆగస్టు 21 నుంచి ఈ నెల 28వ తేదీ వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రధానంగా అదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఈ ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఏలూరు, పోలవరం ప్రాంతాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. అలాగే కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, మిగిలిన కోస్తా జిల్లాల్లో చెదురుమదురు జల్లులు పడతాయని వివరించింది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

## పోలీస్ స్టేషన్ ముందు రాహుల్ గాంధీ ధర్నా..

పెల్లెట్ గన్ గాయాల వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శుక్రవారం ఢిల్లీలో ఆందోళనకు దిగారు. జులై 20న జరిగిన జెన్-జీ విద్యార్థుల నిరసనల్లో పెల్లెట్ గన్ గాయాలయ్యాయని ఆరోపిస్తున్న సాహిల్ లోచాబ్‌ను వెంటబెట్టుకుని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అనంతరం సీనియర్ పోలీస్ అధికారి కార్యాలయం బయట బాధితుడితో కలిసి ధర్నాకు కూర్చున్నారు. జులై 20న పరీక్షల పేపర్ లీక్‌లకు నిరసనగా వందలాది మంది విద్యార్థులు పార్లమెంట్ వైపు మార్చ్ చేపట్టిన విషయం తెలిసిందే. ఆ సమయంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. 'ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్' (ఆర్ఏఎఫ్) సిబ్బంది పెల్లెట్ గన్స్ ఉపయోగించారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ ఘటనలో గాయపడినట్లు పలువురు నిరసనకారులు చెప్పడంతో పాటు వైద్య నివేదికలు కూడా ఉన్నాయని కాంగ్రెస్ పేర్కొంది. అయితే జులై 20న పెల్లెట్ గన్స్ ఉపయోగించలేదని ఢిల్లీ పోలీసులు పలుసార్లు తెలిపారు. ఈ అంశంపై సీఆర్పీఎఫ్ మాత్రం ఇప్పటివరకు స్పందించలేదు. మరోవైపు, గాయపడిన నిరసనకారుల వాంగ్మూలాలు, వైద్య నివేదికలు పెల్లెట్ గన్స్ వాడలేదన్న వాదనపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని కాంగ్రెస్ పేర్కొంది.

# బేతంచెర్లలో వీధి కుక్కల దాడులు అరికట్టడంలో అధికారుల నిర్లక్ష్యం.



## సీపీఎం తీవ్ర ఖండన

**బేతంచెర్ల ఆగస్టు 21 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణంలో వీధి కుక్కల బెడద రోజు రోజుకూ పెరుగుతున్నప్పటికీ నగర పంచాయితీ అధికారులు శాశ్వత పరిష్కారం చూపక పోవడం పట్ల సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు వై.ఎల్లయ్య, వి.సుబ్బరాయుడు, టౌన్ నాయకులు వై.బి. వెంకటేశ్వర్లు, రామాంజనేయులు తీవ్రంగా ఖండించారు.తాజాగా హనుమాన్ నగర్ కాలనీలో ఆరేళ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన పట్టణ ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేసిందని వారు పేర్కొన్నారు. చిన్నారులు, మహిళలు,వృద్ధులు వీధి కుక్కల బెడదతో భయాందోళనలకు గురవు తున్నారని అన్నారు.గతంలో కూడా బేతంచెర్లలో వీధి కుక్కల దాడిలో ఒక బాలుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన జరిగినప్పుడు,మృతుడి కుటుంబ సభ్యులతో పాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో నగర పంచాయితీ కార్యాలయం ఆవరణలో ఆందోళన నిర్వహించారని గుర్తు చేశారు. అప్పట్లో ప్రజలు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసినప్పటికీ అధికారులు శాశ్వత చర్యలు తీసుకోక పోవడం వల్లే ఇలాంటి ఘటనలు మళ్లీపునరావృతమవుతున్నాయని విమర్శించారు.

తాజాగా కుక్కల దాడిలో గాయపడిన ఆరేళ్ల బాలుడికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు, వైద్య ఖర్చులకు అవసరమైన ప్రభుత్వ సహాయం అందించి,బాలుడి కుటుంబానికి తక్షణ సహాయం అందేలా చూడాల్సిన బాధ్యత అధికారుల దే అనివారు స్పష్టం చేశారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తూ కుటుంబానికి అవసరమైన సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు.బేతంచెర్ల పట్టణంలోని అన్ని వార్డులు, కాలనీల్లో వీధి కుక్కల సమస్యపై ప్రత్యేక చర్యలు చేపట్టి, ప్రమాదకరంగా మారిన కుక్కలను నిబంధనల ప్రకారం నియంత్రించి,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలుపునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడం మున్సిపల్ అధికారుల ప్రాథమిక బాధ్యత అని,





ఈ సమస్యను ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు. అధికారులు స్పందించక పోతే ప్రజలను సమీకరించి సీపీఎం ఆధ్వర్యంలో నగర పంచాయితీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ నాయకులు ఖాజా భాష,కె.రామకృష్ణ, ఎస్.కే. భాష, టింగు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలపై కూటమి ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యం

**సాగు, తాగునీరు విడుదల చేయకుంటే రైతులతో కలిసి ఉద్యమిస్తాం**

**మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి హెచ్చరిక**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 21 ( నంది పత్రిక )** రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో రైతాంగం తీవ్ర దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నా కూటమి ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణమని వైఎస్సార్సీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మండిపడ్డారు. వర్షాలు లేక పంటలు ఎండిపోతుంటే, సాగునీటి కోసం రైతన్నలు ఆశగా ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నంద్యాల వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ....ప్రాజెక్టులలో నీరున్నా కాలువలకు విడుదల ఏదీ? ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్ట్‌లో 875 అడుగుల వద్ద తగినంత నీటి నిల్వలు ఉన్నప్పటికీ, కాలువలకు లేదా రిజర్వాయర్లకు నీటిని విడుదల చేయడంలో ప్రభుత్వం పూర్తి విఫలమైందని విమర్శించారు. ప్రాంతీయ రిజర్వాయర్లలో నీటి మట్టాలు ఆందోళనకరంగా ఉన్నాయని గణాంకాలతో వివరించారు:

**వెలుగోడు రిజర్వాయర్:** 17 టీఎంసీల సామర్థ్యానికి గానూ కేవలం 4 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి.

**గోరుకల్లు రిజర్వాయర్:** 12.5 టీఎంసీల సామర్థ్యానికి గానూ 6 టీఎంసీల నీరే అందుబాటులో ఉంది.

**అవుకు రిజర్వాయర్:** 4.5 టీఎంసీల సామర్థ్యం ఉండగా, ప్రస్తుతం కేవలం 1 టీఎంసీ మాత్రమే ఉంది.

**రాయలసీమకు తీరని ద్రోహం...** దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 40 వేల క్యూసెక్కులకు పెంచి రాయలసీమను దశాబ్దాల కరువు నుండి కాపాడారని గుర్తుచేశారు. కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేసి ప్రాంతానికి తీవ్రద్రోహం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభుత్వం 800 అడుగుల నుంచే నీటిని తోడుకుంటున్నా, ఏపీ ప్రభుత్వం మన వాటా నీటిని సరిగ్గా వినియోగించు కోలేకపోతోందన్నారు. చంద్రబాబు అధికారం చేపట్టిన ప్రతిసారీ రాష్ట్రం తీవ్ర కరువు కాటకాల బారిన పడుతుందని ఎద్దేవా చేశారు.



**యూరియా కోసం క్యూలైన్లు రైతులపై కేసులు..**గత ఏడాది పంటలకు గిట్టుబాటు ధరలు లేక అప్పుల పాలైన రైతులకు, నేడు ఎరువులు, పురుగుమందుల కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. యూరియా కోసం ఆన్‌లైన్ అప్లికేషన్లు పెట్టించడం, పంపిణీలో రాజకీయ రంగులు పులమడం సిగ్గుచేటన్నారు. మద్దతు ధర అడిగిన రైతులపై కేసులు పెట్టి జైళ్లకు పంపిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఉద్యమానికి సిద్ధం...** నంద్యాల అర్బన్, రూరల్ పరిధిలోనే సుమారు 30 వేల ఎకరాల్లో పంటలు సాగు కావలసి ఉందని, వెంటనే నీటిని విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణ తాగునీటి అవసరాలు, మిట్నాల చెరువు నీటి ఎద్దడి తీర్చేందుకు ప్రభుత్వం వద్ద ఉన్న ప్రణాళిక ఏంటో స్పష్టం చేయాలన్నారు. తక్షణమే కాలువలకు నీటిని విడుదల చేయకపోతే, రైతులను సమీకరించి స్వయంగా వెళ్లి నీటిని విడుదల చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నంది రైతు సమైక్య అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పురుషోత్తం రెడ్డి, వైసీపీ డోన్ నియోజకవర్గం పరిశీలకుడు దేశం సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రాష్ట్ర వా సెల్ సెక్రటరీ శంకర్ నాయక్, మధు మరియు పలువురు రైతు నాయకులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల కమిషన్ పెంచాలి

**-క్వింటాకు రూ.200 చొప్పున ఇవ్వాలని ఏకగ్రీవ తీర్మానం**

**-ఏడేళ్లుగా పెరగని కమిషన్.. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలోనే అతి తక్కువ**

**-29,796 మంది డీలర్ల కుటుంబాల ఆర్థిక భద్రతను దృష్టిలో పెట్టుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**విజయవాడ . ఆగస్ట్ 21. (నంది పత్రిక ):**ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేస్తూ, కోట్లాది మంది కార్డుదారులకు నిత్యావసర సరుకులు అందిస్తున్న రేషన్ డీలర్ల కమిషన్‌ను తక్షణమే పెంచాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రేషన్ డీలర్ సంక్షేమ సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఎండీయూ వ్యవస్థను రద్దు చేసిన సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కమిషన్ పెంపుపై నిర్ణయం తీసుకోవాలని సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.రాష్ట్రంలో సుమారు 29,796 మంది రేషన్ డీలర్లు ప్రజలకు సేవలందిస్తున్నారని రాష్ట్ర అధ్యక్షులు మండాది వెంకటరావు తెలిపారు.ముఖ్యంగా 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు వంటి వారికి నేరుగా వారి ఇళ్ల వద్దకే నిత్యావసర సరుకులు అందించే విధంగా రేషన్ డీలర్లు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి నెలా 20 లక్షలకు పైగా కార్డుదారులకు సరుకుల పంపిణీలో డీలర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని వివరించారు.ప్రభుత్వ నిర్ణయాలకు డీలర్ల సహకారంలి ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి విధానపరమైన మార్పులు తీసుకొచ్చినా రేషన్ డీలర్లు ప్రభుత్వానికి అండగా నిలిచి, ప్రతి మార్పును స్వాగతిస్తూ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు సహకరిస్తున్నారని మండాది వెంకటరావు తెలిపారు.ప్రజలకు నేరుగా సేవలు అందించే రేషన్ డీలర్లపై పని భారం నిరంతరం పెరుగుతున్నప్పటికీ, గత ఏడు సంవత్సరాలుగా కమిషన్‌లో ఎలాంటి పెంపు జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పెరుగుతున్న నిర్వహణ ఖర్చులు, సిబ్బంది వ్యయాలు, రవాణా తదితర భారాలను దృష్టిలో పెట్టుకుని డీలర్ల ఆర్థిక పరిస్థితిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో తక్కువలి

దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ డీలర్లకు ప్రస్తుతం అందుతున్న కమిషన్ చాలా తక్కువగా ఉందని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలోనే డీలర్లకు తక్కువ కమిషన్ లభిస్తోందని తెలిపారు.కర్ణాటకలో క్వింటాకు రూ.150, తెలంగాణలో క్వింటాకు రూ.140 చొప్పున కమిషన్ అందుతున్నట్లు సంఘం ప్రతినిధులు వివరించారు. తమిళనాడులో రేషన్ డీలర్లను కో-ఆపరేటివ్ సొసైటీ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు అందించడంతో పాటు అదనంగా ప్రతి క్వింటాకు రూ.20 కమిషన్ ఇస్తున్నారని తెలిపారు.కేరళలో రేషన్ కార్డుల సంఖ్యను ఆధారంగా చేసుకుని స్లాబ్ విధానాన్ని అమలు చేస్తున్నారని, దీని ద్వారా రేషన్ డీలర్లకు నెలకు సుమారు రూ.18 వేల నుంచి రూ.46 వేల వరకు ఆదాయం వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని వివరించారు.

**క్వింటాకు రూ.200కు పెంచాలి**

ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ డీలర్లపై ఉన్న పని భారం, ప్రజలకు అందిస్తున్న సేవలు, పెరుగుతున్న నిర్వహణ వ్యయాలను దృష్టిలో పెట్టుకుని క్వింటాకు రూ.200 చొప్పున కమిషన్ పెంచాలని రాష్ట్ర రేషన్ డీలర్ సంక్షేమ సంఘం ప్రభుత్వాన్ని కోరింది.ఎండీయూ వ్యవస్థ రద్దు సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేసి, వేలాది రేషన్ డీలర్ల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలని సంఘం విజ్ఞప్తి చేసింది. ప్రజా పంపిణీ వ్యవస్థలో కీలకంగా పనిచేస్తున్న డీలర్ల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరింది.

**ఏకగ్రీవంగా తీర్మానం**

రేషన్ డీలర్ల కమిషన్‌ను క్వింటాకు రూ.200కు పెంచాలని కోరుతూ రాష్ట్ర రేషన్ డీలర్ సంక్షేమ సంఘం 483/18 కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, డీలర్ల న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బుగత వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పి. చిట్టిరాజు, కోశాధికారి రమేష్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఎమ్మెల్యే ప్రవీణ్, బి. రవికుమార్, కాటా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## కుక్కల నుండి పసి పిల్లల ప్రాణాలకు రక్షణ కల్పించండి.

**పలుమార్లు కుక్కల దాడులు జరుగుతున్న పసిపిల్లల ప్రాణాలకు మాత్రం రక్షణ లేదు.**

**-కుక్కల నియంత్రణలో అలసత్వం వహిస్తే నగర పంచాయితీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం**

**-భార్గవ్, సీపీఐ మండల కార్యదర్శి**



**బేతంచెర్ల ఆగస్టు 21 ( నందిపత్రిక ).** బేతంచర్ల పట్టణంలో కుక్కల నుండి పసిపిల్లల ప్రాణాలను కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల కార్యదర్శి భార్గవ్.యన్న నగర పంచాయితీ అధికారులను డిమాండ్ చేశారు. హనుమన్ నగర్ కాలనీలో మహీర్ 6 సంవత్సరాల వయసున్న అబ్బాయిపై ఆడుకుంటుండగా పిల్లవాడి పై దాడి చేయడం జరిగింది. సంఘటన తెలిసుకున్న వెంటనే సంఘటన ప్రాంతానికి వెళ్లి బాధిత పిల్లవాడు మహీర్ ని పరామర్శించి,కాలనీ వాసులతో జరిగిన విషయాన్ని తెలుసుకోని అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ. పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీలో చిన్నపిల్లాడిని కుక్కలు కరిచి చనిపోయిన సంఘటన మరువక ముందే,మళ్లీ ఈరోజు 21 ఆగస్టు 2026 శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నాడు మరొక చిన్నపిల్లోడు మొక్తార్ హుస్సేన్, ఫిర్దోస్ దంపతుల కుమారుడు మహీర్ (6) ఆడుకొని ఇంటికి వస్తుండగా సుమారుగా 6 కుక్కలకు పైనే దాడి చేయడం జరిగింది వెంటనే పిల్లవాడు కేకలు వేయడంతో స్థానికంగా ఉన్నటువంటి వారు వచ్చి కుక్కను తరిమి పిల్లవాని ప్రాణాలు కాపాడడం జరిగిందని వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి వైద్యం చేసి మెరుగైన వైద్యం కోసం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారన్నారు ప్రభుత్వ అధికారులు కుక్కలు నియంత్రిస్తున్నాం అని చెప్తున్నారే తప్ప పలుమార్లు సంఘటనలు జరుగుతూనే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా నగర పంచాయితీ అధికారులు తక్షణమే స్పందించి, మరోమారు ఇలాంటి సంఘటనలు జరగకుండా పట్టణంలోని ప్రజలకు చిన్న పిల్లలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఉదయ్, ఎఐఎస్ఎఫ్ ఎఐవైఎఫ్ నాయకులు ఖదీర్, చైతన్య, రాజు, మరియు కుటుంబ సభ్యులు మరియు కాలనీవాసులు ఉన్నారు

## మహానంది క్షేత్రంలో వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం

**భక్తిశ్రద్ధలతో పాల్గొన్న వందలాది మంది మహిళలు**





**మహానంది ఆగస్టు 21 (నంది పత్రిక):-** ప్రసిద్ధ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రత మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి నంద్యాల ఏజీఎన్ జ్యువెలర్స్ అధినేతలు అవ్వారు గౌరీనాథ్, సరస్వతి దంపతులు దాతలుగా వ్యవహరించి, పూర్తి సహకారాన్ని అందించారు.ఈ వేడుకలో పాల్గొనేందుకు వందలాది మంది మహిళా భక్తులు తరలివచ్చారు.ముందుగా ఆలయం లోపలి నుండి అమ్మవారి ఉత్సవ మూర్తితో కలిసి ప్రదక్షిణగా బయలుదేరి అభిషేక మండపానికి చేరుకున్నారు.అక్కడ వేదపండితుల వేద మంత్రోచ్చారణల మధ్య గణపతి పూజతో వ్రతాన్ని ప్రారంభించారు.అనంతరం పుణ్యాహవాచనం, వరలక్ష్మీ కలశ ప్రతిష్ఠ, అథాంగపూజ, తోర పూజలు చేసుకున్నారు.మహిళలు ఒకరికొకరు పవిత్ర రక్షా తోరములను కట్టుకుని అఖండ సౌభాగ్యాన్ని ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు.వ్రత పూజా కార్యక్రమాలు పూర్తయిన తర్వాత, శాస్త్రోక్తంగా అమ్మవారిని ఆలయ కోనేట్లోకి తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.పూజలో పాల్గొన్న మహిళలందరికీ దాతలు సాంప్రదాయబద్ధంగా వాయనాలు సమర్పించారు.అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులందరికీ స్వామివారి ప్రసాదం, భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మండలి సభ్యులు, తహశీల్దార్ రమాదేవి,దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# పకడ్బందీగా స్వచ్ఛాంద్ర దినోత్సవం

### జడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి ఆదేశాలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 21:** అన్ని గ్రామ పంచాయతీలలో శనివారం స్వచ్ఛాంధ్ర దినోత్సవం అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని నంద్యాల,కర్నూలు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ సీఈవో సుధాకర్ రెడ్డి మండల పరిషత్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రధాన రహదారులు,వీధులు, సంతలు బస్టాండ్లు,పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో విస్తృత స్థాయిలో పరిశుద్ధ పనులు చేపట్టాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉండి, దోమలు వ్యాప్తి చెందకుండా మురుగు కాలువలు కల్వర్టులు చెరువులు ఇతర జలవనులను క్షుణ్ణంగా శుభ్రపరచాలని పేర్కొన్నారు. చెత్త నిలువ ఉండే ప్రాంతాలను గుర్తించి,ఆ చెత్తను పూర్తిగా తొలగించి ఆ ప్రాంతాలలో పరిశుభ్రమైన పచ్చదనంతో కూడిన ప్రదేశాలుగా మార్చాలని పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించడంతోపాటు, తడి పొడి మరియు గృహ సంబంధిత ప్రమాదకర వ్యర్థాలను వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. మండలంలోని మెటీరియల్ రికవరీ ఫెసిలిటీస్ ఆర్ ఆర్ ఆర్ కేంద్రాలు, కంపోస్టింగ్ యూనిట్ లో పనితీరును మరింత మెరుగు పరచుకోవాలని పేర్కొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత,ప్లాస్టిక్ నిషేధం పై ర్యాలీలు, మానవహారాలు తదితర వాటిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి. ఈ సదస్సులలో పొదుపు సంఘాల మహిళలు, స్వచ్ఛంద సంస్థలు,యువజన సంఘాలు పాఠశాల విద్యార్థులను భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాలు పాఠశాలలు ప్రభుత్వ ఆవరణలు మరియు రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టి ప్రాంగణాలను సుందరీకరించాలని పేర్కొన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు కొలమానాలు, నాణ్యమైన ఫోటోలు, సాసా యాప్ నందు కార్యక్రమం జరిగిన రోజే తప్పనిసరిగా అప్లోడ్ చేసి వీలుగా పంచాయతీ కార్యదర్శులకు సముచిత ఆదేశాలు ఇవ్వవలసినదిగా పేర్కొన్నారు. స్వచ్ఛంద కార్యక్రమం పట్ల విధులలో అలసత్వం వహించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పరిషత్ సీఈవో సుధాకర్ రెడ్డి హెచ్చరించారు.

## ఏబీవీపీ నంద్యాల నూతన కార్యవర్గం ఎన్నిక



**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 21. (నంది పత్రిక ):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ నంద్యాల కార్యవర్గ కమిటీని ప్రకటించిన నంద్యాల జిల్లా ప్రముఖ పార్థసారథి నంద్యాల బాగ్ కన్వీనర్ గా మనీష్ , నగర కార్యదర్శిగా నరేష్, నీ ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 1949 జులై 9న ఆవిర్భవించిన ఏబీవీపీ విద్యార్థుల పక్షాన నిలబడుతూ విద్యారంగ సమస్యలపై నిత్యం ప్రశ్నిస్తూ, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎక్కడ విద్యార్థికి సమస్య వచ్చిన తక్షణమే స్పందిస్తూ విద్యార్థులలో. బానిసత్వాన్ని తొలగిస్తూ వారిలో దేశభక్తి నింపుతూ జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా పెట్టుకొని జ్ఞానం శీలం ఏకతలే సాధనలుగా మలుచుకొని జాతీయతే ఊపిరిగా దేశమే ప్రాణంగా లాఠీలకు తూటాలకు ప్రాణాలకు భయపడకుండా లక్షలాది విద్యార్థులను జాతీయ భావం వైపు నడిపిస్తున్న ఏకైక సంస్థ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని తెలియజేశారు. కేవలం నలుగురితో మొదలైన ఏబీవీపీ మారుమూల గ్రామం నుంచి మహానగరం వరకు అటక్ నుంచి కటక్ దాకా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా విస్తరిస్తూ నేడు 77 లక్షలా సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా నిలిచిందని తెలియజేశారు.

## శ్రీ మద్దులేటి స్వామి దేవస్థానంలో ఘనంగా శ్రీ వరలక్ష్మీ వ్రతం నిర్వహణ.





**బేతంచెర్ల ఆగస్టు 21 ( నందిపత్రిక ).** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్.రంగాపురం గ్రామ పొలిమేరలో గల శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో,శుక్రవారం నిర్వ హించిన,శ్రావణ మాస సామూహిక శ్రీ వరలక్ష్మి వ్రతంను, వేద పండితులు జ్వాలా కళ్యాణ చక్రవర్తి,దేవ స్థానం పురోహితుల బృందం ఆధ్వర్యంలో దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది.సూదూర ప్రాంతాల నుండి,భారీ సంఖ్యలో తరలి వచ్చిన మహిళా భక్తులు, ఈ శుక్రవారం నిర్వహిస్తున్న,శ్రీ వరలక్ష్మి వ్రతం పూజా కార్య క్రమాలలో పాల్గొన్నారు. ఉప కమీషనర్ & శ్రీ మద్దులేటి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం.రామాంజనేయులు సతీ సమేతంగా,వ్రత పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రశాంత మైన వాతావరణంలో,కొండ కోనల నడుమ,ఆహ్లాద కరంగా జల జల పారే మద్దు లేరు ప్రక్కన నిలయమై ఉన్న,శ్రీ మద్దులేటి స్వామి దేవస్థానం నందు నిర్వహించిన శ్రీ వరలక్ష్మి వ్రతం పూజలను దిగ్విజయంగా నిర్వహించారు.ఎటువంటి సమస్యలు తలెత్త కుండా,దేవస్థానం అధికారులు,ఆలయ సిబ్బంది ఈ సామూహిక శ్రీ వర లక్ష్మీ వ్రత కార్యక్రమాలలో భాగ స్వాములు అయ్యారు.భక్త జన సందోహంతో ఆలయ పరిసరాలు నిండాయి.గోవింద నామ స్మరణతో దర్శనం చేసుకున్న భక్తులకు ఆలయ పురోహితులు తీర్థ ప్రసాదములు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



## వెలుగోడులో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు:

### ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



**వెలుగోడు, ఆగస్టు 21 (నంది పత్రిక):** శ్రీశైలం నియోజకవర్గం మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్ మారెడ్డి రామయ్య ఆదేశాల మేరకు, మెగా యూత్ ఫోర్స్ నియోజకవర్గ అధికార ప్రతినిధి (స్పోక్స్ పర్సన్) పసుపుల రాజేష్ యాదవ్ మరియు మెగాస్టార్ అభిమానుల ఆధ్వర్యంలో పద్మభూషణ్, మెగాస్టార్ కొణిదెల చిరంజీవి జన్మదిన వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగోడులోని సీహెచ్‌సీ ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా తమ అభిమాన నటుడి పుట్టినరోజును జరుపుకోవడం ఎంతో సంతోషకరమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెగా యూత్ ఫోర్స్ నియోజకవర్గ కన్వీనర్ మారెడ్డి రామయ్య, స్పోక్స్ పర్సన్ పసుపుల రాజేష్ యాదవ్, సీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సులోచన, వైద్యాధికారులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జనసేన పార్టీ సీనియర్ నాయకులు మస్తాన్ వలి, వీర మహిళలు సుకన్య, ప్రవల్లిక, మహాలక్ష్మి, సరస్వతిలతో పాటు రామారావు, దీపక్, ఈశ్వర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## చిరంజీవి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 21:** శ్రీశైలం నియోజకవర్గంలో మెగా యూత్ ఫోర్సు కన్వీనర్ మారెడ్డి రామయ్య ఆధ్వర్యంలో పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన మూడు రోజుల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు శ్రీశైలం నియోజకవర్గం లోని బండి ఆత్మకూరు,వెలుగోడు మండలాల్లోని పలు గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు.మెగా స్టార్ చిరంజీవి ఆయురారోగ్యాలతో ఉండాలని పెద్ద దేవళాపురంలోని ఏకశిల అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజాలను నిర్వహించారు.వెలుగోడు లోని సర్వజన ఆసుపత్రిలో గర్భిణీ మహిళలకు, రోగులకు బెడ్లు ,పండ్లు పంపిణీ చేశారు.బి కోడూరు గ్రామంలోని అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీశైలం నియోజకవర్గం మెగా యూత్ ఫోర్స్ కో కన్వీనర్ బండపల్లి సురేష్,మెగా యూత్ ఫోర్స్ స్పోక్ పర్సన్ పసుపుల రాజేష్ యాదవ్,సహాయ సహకారాలతో కార్యక్రమాలు జరిగాయని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఎగ్జిక్యూటివ్ మెంబర్ మల్లేష్ యాదవ్, కుమార్ , సిద్ధు,పెద్దదేవలాపురం నాయకులు జయన్న, రాజు ,మస్తాన్ వలి, వలి బాషా, వీర మహిళ ప్రవల్లిక, మహాలక్ష్మి, సరస్వతి,రామారావు, ఈశ్వర్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.



## 22, 23 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు..

**కడప బ్యూరో చీప్, ఆగస్టు 21 నంది పత్రిక:** ఎస్ఐఆర్-2026లో భాగంగా ఈ నెల 22, 23 తేదీల్లో కడప నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు, ప్రచార శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కడప ఆర్డీవో, నియోజకవర్గ ఎన్నికల అధికారి (ఈఆర్ఓ) మురళి తెలిపారు.

ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని, అర్హులైన కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో పేర్ల పరిశీలన, సవరణలు, అభ్యంతరాల స్వీకరణకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ముఖ్యంగా 1819 ఏళ్ల యువతతో పాటు ముసాయిదా జాబితాలో పేర్లు లేని అర్హులైన పౌరులు ఈ 22, 23 తేదీల ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో మురళి కోరారు

## నాలుగు రోజుల పాటు స్పెషల్ క్యాంపైన్ డే నిర్వహణ.

### నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం.జయకృష్ణ.



**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 21 నంది పత్రిక** ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ( ఎస్ ఐ ఆర్ )లో భాగంగా తిరుపతి నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో నాలుగు రోజులు పాటు స్పెషల్ క్యాంపైన్ డే నిర్వహించనున్నామని 167-నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం.జయకృష్ణ శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు ఈనెల 22,23, 29,30 వ తేదీల్లో 167- తిరుపతి నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ స్పెషల్ కాంపెయిన్ డే నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం నందు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్)లో భాగంగా క్లైములు మరియు అభ్యంతరాల్ని స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవెల్ అధికారులు మరియు సూపర్వైజర్స్ ఖచ్చితంగా పాల్గొనాలని, లేని యెడల శాఖపరమైన చర్యలు తీసుకుంటామని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం.జయకృష్ణ ఆ ప్రకటనలో హెచ్చరించారు. ఓటర్లు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆర్.ఏ. ఆర్.ఎస్ ను నిర్వీర్యం చేస్తే రైతుల భవిష్యత్తు, ప్రజల ఆహార భద్రత ప్రమాదంలో పడతాయి



**125 ఏళ్ల ఆర్.ఎ.ఆర్.ఎస్ చరిత్రను తుడిచేసే కుట్రను సహించం**

**నూనెపల్లె మార్కెట్ యార్డును రాజకీయ ప్రయోజనాలకు మళ్లించొద్దు**

**రైతు భూములపై రాజకీయ కన్ను, రైతుల కడుపు కొట్టి రాజకీయం చేయొద్దు**

**నంద్యాలలో అఖిలపక్షం ధ్వజం**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 21 ( నంది పత్రిక )** నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుంచి తాత్కాలిక కలెక్టరేట్‌ను తక్షణమే తరలించాలని, వ్యవసాయ పరిశోధన కోసం ఏర్పాటు చేసిన అన్ని మౌలిక వసతులను పూర్తిస్థాయిలో అర్. ఏ.అర్ .ఎస్ కు అప్పగించాలని, నూనెపల్లె మార్కెట్ యార్డులో తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణానికి కేటాయించిన రెండు ఎకరాల భూమిని వెంటనే రద్దు చేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేసింది. అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిన్న మిషన్ కాంపౌండ్ చర్చి సర్కిల్ లో ప్రజా అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఐక్యవేదిక నాయకులు శుక్రవారం నంద్యాల గాంధీచౌక్‌లో పెద్దఎత్తున ప్రజా అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలోరాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, అఖిలపక్ష ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, న్యాయవాది శంకరయ్య, ఎస్.డి.పి. ఐ నాయకులు ఏజెస్ హుస్సేన్, క్రిష్టియన్ జె .ఏ.సి.నాయకులు జానయ్య, సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర్ రెడ్డి, శివరామిరెడ్డి, మాజీద్, రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి ప్రజలకు కల్పిస్తూ.. "ఇది కేవలం రైతుల సమస్య కాదు.. ప్రతి ఒక్కరి ఆహార భద్రతకు సంబంధించిన అంశం" అన్నారు. రైతుకు లాభం లేకపోతే వ్యవసాయం దెబ్బతింటుందని, వ్యవసాయం దెబ్బతింటే చివరకు ఆహార భద్రతే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు.

సుమారు 125 ఏళ్ల చరిత్ర ఉన్న అర్.ఏ.అర్.ఎస్. నంద్యాల ప్రాంత వ్యవసాయ అభివృద్ధికి, అధిక దిగుబడినిచ్చే విత్తనాల అభివృద్ధికి, విత్తన పరిశ్రమ ఎదుగుదలకు కీలకంగా పనిచేసిందన్నారు. పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తిని పెంచేందుకు అర్.కె.వి. వై ,నాబార్డ్ నిధులతో నిర్మించిన పరిశోధనా భవనాలు, అడ్వాన్సు సీడ్ లాబొరేటరీ ను కలెక్టరేట్ అవసరాలకు వినియోగించడం సరికాదని అన్నారు. "ఒక సంవత్సరం మాత్రమే తాత్కాలికంగా ఉంటామని చెప్పి తీసుకున్న భవనాలను ఒక్కొక్కటిగా కలెక్టరేట్ పరిధిలోకి తీసుకుంటున్నారు. ప్రజల రాకపోకలతో నిండిపోయిన ప్రాంగణంలో శాస్త్రవేత్తలు ప్రశాంతంగా పరిశోధనలు ఎలా చేస్తారు?" అని ప్రశ్నించారు.

**అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ..** కలెక్టరేట్‌కు భూమి లేదని ప్రభుత్వం చెబుతున్న సమయంలో నూనెపల్లె మార్కెట్ యార్డులో రాజకీయ పార్టీ కార్యాలయానికి రెండు ఎకరాలు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. కలెక్టరేట్‌కు అవసరమైతే ప్రత్యామ్నాయ ప్రభుత్వ భూమిని గుర్తించి, పట్టణానికి బయటైనా నిర్మించాలని సూచించారు. అర్ .ఏ.అర్ .ఎస్ ను బలహీనపరచడం అంటే రైతుల భవిష్యత్తును బలహీనపరచడమేనని, మార్కెట్ యార్డు భూములను రాజకీయ ప్రయోజనాలకు కాకుండా రైతుల ప్రయోజనాలకే వినియోగించాలని డిమాండ్ చేశారు.

**ప్రజా మద్దతుతో ఉద్యమాన్ని విస్తరిస్తాం** ఈ కార్యక్రమం మొదటిదేనని, ప్రజల్లో అవగాహన కల్పించి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే వరకు ఇటువంటి అనేక కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతామని నాయకులు తెలిపారు.

రేపు నూనెపల్లె మార్కెట్ యార్డులో ప్రజలు, రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు.

ఆగస్టు 24న కలెక్టరేట్ లో జరిగే పి.జి.అర్.ఎస్ కార్యక్రమంలో కలెక్టర్‌కు రెండు వేర్వేరు పిటిషన్లు సమర్పించి అర్ .ఏ.అర్.ఎస్. నుంచి కలెక్టరేట్‌ను తక్షణమే తరలించాలని, నూనెపల్లె మార్కెట్ యార్డును రైతుల ప్రయోజనాల కోసం పరిరక్షించాలని డిమాండ్ చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమం అనంతరం అఖిలపక్ష నాయకులు అర్.ఏ.అర్.ఎస్. విశిష్టత, వ్యవసాయ పరిశోధన ప్రాధాన్యత, అర్.ఏ.అర్.ఎస్. పరిరక్షణ, నూనెపల్లె మార్కెట్ యార్డు పరిరక్షణ అంశాలపై రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అర్.ఏ.అర్.ఎస్. మార్కెట్ యార్డులను ఎందుకు కాపాడుకోవాలో ప్రజలకు వివరిస్తూ ప్రజా మద్దతును కూడగట్టారు. "ఇది కొంతమంది నాయకుల సమస్య కాదు.. మనందరి బతుకుకు సంబంధించిన సమస్య. ప్రజా ఆస్తులు ప్రజల కోసమే.. రాజకీయ ప్రయోజనాల కోసం కాదు" అని నాయకులు స్పష్టం చేశారు.



## 'డోర్ టు డోర్' సంక్షేమ పథకాల విచారణ: వెలుగోడులో ఉత్సాహంగా తెదేపా కార్యక్రమం

**వెలుగోడు, ఆగస్టు 21 (నంది పత్రిక):** శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు శుక్రవారం వెలుగోడు పట్టణంలో "రెండేళ్ల అభివృద్ధి - సంక్షేమం" డోర్ టు డోర్ విచారణ కార్యక్రమాన్ని నాయకులు నిర్వహించారు.పట్టణంలోని 106, 107 మరియు 111 బూత్‌ల పరిధిలో నాయకులు ప్రతీ ఇంటికీ తిరిగి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్న తీరును నేరుగా అడిగి తెలుసుకున్నారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, అభివృద్ధి ఫలాల గురించి ప్రజాదరణ పొందేలా వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా క్లస్టర్ ఇన్‌చార్జ్ ఖలీల్ ఖాన్, బూత్ కన్వీనర్లు ఇంతియాజ్, మస్తాన్, ప్రసాద్లతో పాటు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.



# ప్రజాదర్బార్‌కు పోటెత్తిన ప్రజలు





### ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### ప్రతి సమస్యకు పరిష్కార మార్గం

### ఆదర్శ నియోజకవర్గంగా ఏలూరు

### అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి ఎమ్మెల్యే చంటి

**ఏలూరు బ్యూరో చీఫ్ ఆగస్టు 21 నంది పత్రిక** సమస్యల రహిత, ఆదర్శవంతమైన నియోజకవర్గంగా ఏలూరును తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు తదితర అంశాలపై వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే, కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా.. మరికొన్నింటిపై సంబంధిత అధికారులతో తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ :** ప్రజల ఆరోగ్యం, ఆర్థిక భరోసాతో పాటు సొంతింటి కల సాకారం చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని, పెన్షన్లు, తల్లికి వందనం వంటి పథకాలలో అర్హులందరికీ పారదర్శకంగా లబ్ధి చేకూర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. మెగా డీఎస్సీపై వైసీపీ ఆరోపణలు నిరూపించలేకపోయారు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో విసిరిన బహిరంగ సవాల్‌ను వైసీపీ నేతలు స్వీకరించలేకపోయారని, తాము చేసిన ఆరోపణలను నిరూపించలేక వెనక్కి తగ్గారని ఎద్దేవా చేశారు. మెగా డీఎస్సీపై విచారణ కోరుతున్న వైసీపీ నేతలు ఆ అంశాన్ని అసెంబ్లీలో ఎందుకు ప్రస్తావించలేకపోయారని ప్రశ్నించారు. గతంలో గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలపై సిట్ నివేదికలో పలు అంశాలు వెల్లడయ్యాయని, ముందుగా దానిపై విచారణ కోరాలని చంటి సూచించారు. ప్రజా సమస్యలపై కాకుండా స్వలాభం కోసం రాద్ధాంతం చేస్తే రానున్న రోజుల్లో వైసీపీకి ఒక్క సీటు కూడా దక్కదని అన్నారు. వైసీపీ నేతలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు.

## కోదండ రామస్వామి ఆలయానికి శంకుస్థాపన

### ఆధ్యాత్మిక కేంద్రంగా కేతవీరునిపాడు

### కోదండ రామస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి ఎమ్మెల్యే సౌమ్య



**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 21 నంది పత్రిక** కేతవీరునిపాడు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న కోదండ రామస్వామి దేవస్థానానికి శుక్రవారం శంకుస్థాపన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి హాజరై ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఈ సందర్భంగా "ఎమ్మెల్యే సౌమ్య" మాట్లాడుతూ :** కోదండ రామస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెంపొందుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో నాలుగు రోజులు ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు..!

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, బ్యూరో చీఫ్ ఆగస్టు 21 నంది పత్రిక :** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ(ఎస్.ఐ.ఆర్.)లో భాగంగా ఈ నెల 22, 23, 29, 30 తేదీల్లో ప్రత్యేక ప్రచార, నమోదు శిబిరాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు.. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఈ నాలుగు రోజుల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు అందుబాటులో ఉండనున్నారు. ముసాయిదా ఓటరు జాబితాలు, ఏఎస్‌డీడీ జాబితాలను పరిశీలించేందుకు, సందేహాలను నివృత్తి చేసేందుకు, అవసరమైన దరఖాస్తులను స్వీకరించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా 1819 ఏళ్ల యువ ఓటర్లను పెద్ద సంఖ్యలో నమోదు చేయడంతో పాటు, ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన పౌరులను ఓటర్లుగా చేర్చేందుకు ఈ ప్రత్యేక శిబిరాలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన 6, 7, 8, 8ఏ దరఖాస్తు పత్రాలను పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రత్యేక శిబిరాలపై జిల్లాస్థాయి నుంచి పోలింగ్ కేంద్రాల స్థాయి వరకు విస్తృత ప్రచారం నిర్వహించాలని, ఇందుకోసం ప్రింట్, ఎలక్ట్రానిక్ మాధ్యమాలతో పాటు స్థానికంగా ఇతర ప్రచార మార్గాలను కూడా వినియోగించి ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. శిబిరాల నిర్వహణను జిల్లా ఎన్నికల అధికారి స్వయంగా పర్యవేక్షించడంతో పాటు, ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రత్యేక శిబిరాల్లో బీఎల్ఓలు గైర్హాజరైతే తీవ్రంగా పరిగణించి సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సివుంటుందన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణలో భాగంగా జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ కాలం కొనసాగుతున్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు.

## అనంతపురం జిల్లా అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి అంకిత భావంతో పనిచేస్తాను

### ఎమ్మెల్సీ ధలవాయి రమాదేవి



**అనంతపురం బ్యూరో చీఫ్ ఆగస్టు 21 నంది పత్రిక** నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా అనంతపురం విచ్చేసిన దలవాయి రమాదేవిని కరిడికొండలో కలిసి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశాను. అమ్మవారి దర్శనం అనంతరం నిర్వహించిన ర్యాలీలో పాల్గొనడం జరిగింది. బీసీ మహిళకు, రాయలసీమ ప్రాంతానికి ఎమ్మెల్సీ పదవి కేటాయించడం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు పెద్దపీట వేశారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని ఈ సందర్భంగా తెలియజేశాను. వెనుకబడిన అనంతపురం జిల్లాకు ప్రాధాన్యత కల్పిస్తూ దలవాయి రమాదేవి కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం కూటమి ప్రభుత్వ బీసీల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం. ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన రమాదేవి అనంతపురం జిల్లా అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అంకితభావంతో కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నాను. అనంతపురం జిల్లాను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మనమంతా కలిసి పనిచేద్దాం. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ , స్థానిక నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, వడ్డే సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎత్తిపోతల పథకం ప్రధాన పైపులైను కు మరమ్మతులు చేయాలి

### - గ్రామాల రైతులు ఆందోళన



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని సంగమేశ్వరం శివపురం ఎత్తిపోతల పథకం ప్రధాన పైపు లైన్ కు మరమ్మతులు చేసి పంటలు కాపాడాలని ఎత్తిపోతల పథకం కమిటీ సభ్యులు శ్రీనివాస యాదవ్, శివన్న గౌడ్, నాగార్జున, చంద్రశేఖర్, శివన్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం సింగరాజు పల్లి గ్రామం వద్ద నూతనంగా నిర్మాణం జరుగుతున్న జాతీయ రహదారిపై సింగరాజుపల్లి, శివపురం, గుమ్మడాపురం గ్రామాల రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుమ్మడాపురం, సింగరాజుపల్లి గ్రామాల మధ్య కల్వకుర్తి నుంచి నంద్యాల 167 ఖ జాతీయ రహదారి నిర్మాణం పనుల్లో భాగంగా పూర్తిగా సాగునీటి పైప్ లైన్ కు డ్యామేజ్ చేయడం జరిగిందన్నారు. దీంతో రైతుల పంట పొలాలకు సాగునీరు లేక ఎండిపోతున్నాయి అన్నారు. సంగమేశ్వరం ఎత్తిపోతల పథకం పైప్ లైన్ డ్యామేజ్ చేయడం వల్ల సుమారు 3500 ఎకరాల భూమికి సాగునీటి సరఫరా నిలిచి, ఇప్పటికే వేసిన పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. వెంటనే పైప్ లైన్ కు మరమ్మతులు చేయాలనీ తెలిపారు రోడ్డు నిర్మాణం కాంట్రాక్టు, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి పనులు చేయించి, పంటలు కాపాడాలని రైతులు జెడ్ వెంకట్ రెడ్డి , బుచ్చిరెడ్డి, విజయ్ కుమార్ రాజారత్నం, కృష్ణయ్య , రామ సుబ్బారెడ్డి, , శేషన్న , శ్రీనివాసరెడ్డిలు డిమాండ్ చేశారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : డోన్ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ నూరుల్లా,సెకండ్ బెటాలియన్ డి ఎస్ పి మహేబూబ్ భాష

**నంది పత్రిక ఆత్మకూరు..** ఆత్మకూర పట్టణంలోని ఎన్టీఆర్ కెవికె స్టేడియం నందు శ్రీశైలం ఎమ్మెల్యే.శ్రీ.బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో అమరావతి ఛాంపియన్షిప్ రాష్ట్రస్థాయి వాలీబాల్ మరియు కబడ్డీ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ నూరుల్లా మరియు సెకండ్ బెటాలియన్ డి ఎస్ పి మహేబూబ్ భాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ అన్ని క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాలీబాల్,కబడ్డీ శిక్షణలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ టోర్నమెంట్ లో గ్రామీణ క్రీడాకారులతో పాటు నంద్యాల జిల్లా లో అన్ని క్రీడల్లో ఆసక్తిగా ఉన్న క్రీడాకారులను దాదాపుగా 150 మందిని ఎంపిక చెయ్యడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులు సమాజంలో క్రమశిక్షణగా మెలగాలన్నారు. స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా మాట్లాడుతూ ఈ క్రీడల్లో గెలుపోటములు సహజమని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ ఈ యొక్క రాష్ట్రస్థాయి కబడ్డీ వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని విజయవంతం చెయ్యడం అభినందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో స్టేడియం స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, స్టేడియం ఇంచార్జి జునైద్ భాష,స్పోర్ట్స్ సెక్రెటరీ రైల్వే కృష్ణ, మహేబుబ్,ఉపేంద్ర,రాజేష్ జబ్బార్,కొలనుకొండ స్టేడియం కోచ్ ఉమాకాంత్, చలపతి డిగ్రీ కాలేజీ పల్నాడు కోచ్ నాగేళ్ల రాజా మరియు క్రీడాకారులు పాల్గొన్నారు



## బండ్ల గణేష్ నివాసానికి ఎమ్మెల్యే పరిటాల సునీత

### కుమార్తె, అల్లుడికి ధర్మవరం పట్టు వస్త్రాలు ఇచ్చి శుభాకాంక్షలు

### పరిటాల రవితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న బండ్ల గణేష్



**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 21 నంది పత్రిక** సినీనటుడు, నిర్మాత బండ్ల గణేష్ నివాసానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వెళ్లారు. గత ఆదివారం బండ్ల గణేష్ కుమార్తె జనని, అల్లుడు సూర్య తేజ వివాహం ఘనంగా జరిగింది. వివాహానికి పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ హాజరయ్యారు. ఆరోజు హాజరు కాలేకపోయిన ఎమ్మెల్యే సునీత శుక్రవారం ఫిల్మ్ నగర్ లోని బండ్ల గణేష్ నివాసానికి వెళ్లారు. గణేష్ దంపతులు ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం పలికారు. నూతన వధూవరులకు ఆమె ధర్మవరం పట్టువస్త్రాలు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం కుటుంబసభ్యులతో ఆత్మీయంగా గడిపారు. శ్రీరాములయ్య సినిమా సమయం నుంచి బండ్లగణేష్ కు పరిటాల కుటుంబంతో అనుబంధం ఉంది. ఆ సినిమాలో నటించిన బండ్ల గణేష్ పరిటాల రవితో సన్నిహితంగా ఉండే వారు. ఆ రోజులను గణేష్ మరోసారి గుర్తు చేసుకున్నారు. పరిటాల రవితో అనుబంధాన్ని మరువలేనిదని గణేష్ అన్నారు..



## ఏపీ ఎఫ్‌డబ్ల్యూజే నూతన లోగో ఆవిష్కరణ

### జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమం

### యూనియన్ గుర్తింపు, అక్రిడిటేషన్ మూడో విడత జాబితాపై సర్వసభ్య సమావేశంలో చర్చ

**విశాఖపట్నం: బ్యూరో చీఫ్ ఆగస్టు 21 నంది పత్రిక** ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) అనుబంధ సంస్థగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీ ఎఫ్‌డబ్ల్యూజే) నూతన లోగోను విశాఖపట్నంలోని ఆర్.ఆర్. గ్రాండ్స్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జర్నలిస్టుల సమస్యలు, యూనియన్ భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు. త్వరలో నిర్వహించనున్న జాతీయ సమావేశాలు, రాష్ట్రంలో యూనియన్‌కు అధికారిక గుర్తింపు సాధించే ప్రక్రియ, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, జర్నలిస్టుల భద్రత, అక్రిడిటేషన్ మూడో విడత జాబితా విడుదల వంటి అంశాలపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు మరింత సమర్థవంతంగా పనిచేయాలని సమావేశం నిర్ణయించింది. ఏపీ ఎఫ్‌డబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఈశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని గత ఎనిమిది నెలలుగా యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చేసిన ప్రయత్నాలను వివరించారు. సంస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సభ్యులతో చర్చించారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వృత్తిపరమైన భద్రత, సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల జర్నలిస్టులను ఐక్యంగా సమన్వయం చేసుకుంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచి అప్పలస్వామి, రాష్ట్ర కోశాధికారి కనకల రామారావు, ప్రజామాట సత్యనారాయణ, భూమిక అర్జునరావు, కేఎల్ లైవ్ న్యూస్ కొండలరావు, అక్షర సంచలనం శ్రీనివాసరావు, జర్నలిస్ట్ నాయకులు వెంకటరావు, లోకనాథం, బెంజిమెన్, కొండలరావు, నవీన్‌కుమార్, ఒరుదు రాజారావు తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం ఐక్యంగా ముందుకు సాగాలని సమావేశం తీర్మానించింది.



# శాసనసభ సమావేశాలకు హాజరుకాని వై.యస్.ఆర్.సి.పి. శాసనసభ్యులపై చట్టపర పైన చర్యలు తీసుకోవాలి ::సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** రాష్ట్రంలో గత 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, బిజెపి. జనసేన కూటమికి 164 స్థానాలు కట్టబెట్టి, వై.యస్.ఆర్.సి.పి.కి కేవలం 11 సీట్లకు పరిమితం చేశారనీ, అయితే ఈ పదకొండు మంది శాసనసభ్యులు కూడా రాష్ట్ర శాసనసభసమావేశాలకు హాజరుకాకుండా, ప్రభుత్వం నుండి గౌరవ వేతనాలు, ఇతర సౌకర్యాలను మాత్రము పొంతుతూ ప్రజాసమస్యలను గాలికి వదిలేశారనీ, అందువల్ల వైయస్ఆర్సి కి చెందిన 11 మంది శాసనసభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకి విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై వారు జిల్లా టిడిపి కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తాన్న ఉద్దేశంతో వై.సి.పి.కి చెందిన 11 మందిని శాసనసభకు పంపారు. అయితే వారు మాత్రం ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను గాలికి వదిలేశారనీ బయట మాత్రం ప్రజలకోసం పాటుపడుతున్నట్లు పేపర్లకు పరిమితమై ప్రచార ఆర్భాటాలు చేసుకొంటున్నారనీ ఇది ఎంతవరకు సమంజసమో ప్రజలు గమనించాలనీ విజ్ఞప్తిచేశారు. గత సంవత్సరం నిర్వహించిన డి.యస్.సి.లో అక్రమాలు జరిగాయని రాష్ట్రం మొత్తంలో వై.సి.పి. వారు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఆందోళనలు చేశారు. మీరు నిజంగా చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్యులు నారా లోకేష్ చాలా సార్లు బహిరంగ చర్చకు రావాలనీ సవాల్ చేశారు. నిన్నటి రోజు సాక్ష్యాత్తు శాసనసభలోను, మండలిలోను ఈ అంశము పైన చర్చించేందుకు సభకు హారు కావాలనీ మరోసారి వై.సి.పి. వారికి సూచించారు. అయితే ప్రజల పట్ల, ఏమాత్రం గౌరవం లేదనీ, అలాగే వారు చేస్తున్న ఆరోపణల ఎలాంటి వాస్తవం లేదనీ, పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంపై వారికున్న ద్వేశం తప్ప మరొకటి వారికి కనిపించడం లేదని అన్నారు. జగన్ తన 5 సంవత్సరాల కాలంలో ఒక్క డి.యస్.సి. కూడా నిర్వహించలేదనీ, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డి.యస్.సి.ని నిర్వహించి, ఎక్కడా ఎలాంటి అవకతవకలు జరుకుండా ఎంతో పారదర్శకంగా నియామకాలను చెపట్టిందనీ, ఎంతో మంది కొన్ని ఎండ్లుగా ఎదురుచూసిన వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మెరిట్ సాధించి ఉద్యోగాలు పొందారు. అయితే డి.యస్.సి.లో అర్హత సాధించిన వారిని కించపరిచేవిధంగా వై.యస్.ఆర్.సి.పి. వారు ఆందోళను చేయడంతో డి.యస్.సి. ద్వారా ఉద్యోగాలు సాధించిన వారంతా వివిధ జిల్లాలో భారి ఎత్తున అవమానిస్తున్న వై.సి.పి. వారికి భుద్ధి వచ్చేలా ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. ఒక పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విధ్యాశాఖామంత్రి నారా లోకేష్ ఎన్నో ఇబ్బందులున్నా యువతకు ఉద్యోగవకాశాలను



కల్పించి వారికి అండగా నిలిస్తే, ప్రతిసంవత్సరం జాబ్క్యాలెండర్ విడుదలచేస్తాను. ఉద్యోగాలు బర్తిచేస్తానని హామీ ఇచ్చిన జగన్ తన పణ్యకాలం 5 సంవత్సరాలు పూర్తి అయినా ఒక్క జాబ్క్యాలెండర్ కూడా విడుదల చేయకుండా నిరుద్యోగ యువత జీవితాలతో ఆటలాడుకున్నారనీ, అందువల్లనే వారి పార్టీని ప్రజలు ఘోరంగా ఓడించారనీ, కేవలం 11 సీట్లకే పరిమితం చేశారనీ, వీరు కూడా శాసనసభకు వెల్లకుండా ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను అగౌరవపరిచారనీ, అందువల్ల రాష్ట్ర ప్రజలకు ఒక్కటే విజ్ఞప్తి రాబోయే రోజులలో వై.యస్.ఆర్.సి.పి. వారిని పూర్తిగా ఓడించి, ఈ రాష్ట్రం నుండి తరిమికొట్టాలనీ ఈ సందర్భంగా విజ్ఞప్తిచేస్తున్నా.

## లింగమ్మ మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాటసాని రామభూపాల్ రెడ్డి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కల్లూరు మండలం మార్కాపురం గ్రామ వైఎస్ఆర్సీపీ మాజీ సర్పంచ్ మద్దిలేటి మాతృమూర్తి లింగమ్మ మరణించారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మార్కాపురంలోని వారి నివాసానికి వెళ్లి లింగమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం మద్దిలేటి తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్టకాలంలో పార్టీ శ్రేణులు, నాయకులు కుటుంబానికి అండగా ఉంటారని భరోసా కల్పించారు. లింగమ్మ గారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## గోరంట్ల గ్రామంలో నూతన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ శాఖ ప్రారంభం



**కర్నూలు సిటీ నంది పత్రిక** కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ శాఖను జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఐ.ఎ.ఎస్., ప్రారంభించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ మార్గదర్శకాల మేరకు 5,000కు పైగా జనాభా కలిగిన గ్రామ పంచాయతీలలో బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ గోరంట్ల గ్రామంలో నూతన శాఖను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఐ.ఎ.ఎస్.,మాట్లాడుతూ, 5,000కు పైగా జనాభా ఉన్న గ్రామ పంచాయతీలలో బ్యాంకు శాఖలను ఏర్పాటు చేయాలనే కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు. గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయడంలో భాగంగా గోరంట్లలో నూతన శాఖను ఏర్పాటు చేసినందుకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ను అభినందించారు. గ్రామ ప్రజలు ఈ బ్యాంకింగ్ సౌకర్యాలనుసద్వినియోగం చేసుకోవాలనిసూచించారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి. మోహన్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రావడం ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. ముఖ్యంగా రైతులు, చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న వారు బ్యాంకు రుణాలు మరియు ఇతర ఆర్థిక సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ సంజయ్ కుమార్ ఝా మాట్లాడుతూ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటని, కర్నూలు జిల్లాలో ఇప్పటికే ఐదు శాఖలు ఉండగా గోరంట్లలో నూతన శాఖ ఏర్పాటుతో జిల్లాలో మొత్తం ఆరు శాఖలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా పంట రుణాలు, బంగారు రుణాలు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణాలు తదితర బ్యాంకింగ్ సేవలను విస్తృతంగా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ నూతన శాఖ ద్వారా గోరంట్లతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ తిరుపతి రీజినల్ మేనేజర్ సంజయ్ కుమార్ ఝా, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి. మోహన్, గ్రామ సర్పంచు బాలకృష్ణ, బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్, బ్యాంకు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు గోరంట్ల గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముద్ర లోన్స్ పేరుతో సైబర్ మోసాలు ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి...

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**లోన్ మంజూరు చేస్తామని నమ్మించి డబ్బులు కాజేస్తున్న సైబర్ నేరగాళ్లు.**

**సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి.**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ముద్ర లోన్ మంజూరైందని, తక్కువ వడ్డీకే రుణం ఇప్పిస్తామని నమ్మించి సైబర్ నేరగాళ్లు ప్రజలను, రైతులను మోసం చేస్తున్నారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శుక్రవారం తెలిపారు.

సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాలు, సోషల్ మీడియా ద్వారా ప్రజలను సంప్రదించి, లోన్ ప్రాసెసింగ్ ఫీజు, ఇన్సూరెన్స్, జీస్ట్ , సెక్యూరిటీ డిపాజిట్ తదితర పేర్లతో ముందుగా డబ్బులు చెల్లించాలని కోరుతున్నారని తెలిపారు. లోన్ వస్తుందనే ఆశతో వారి మాటలు నమ్మి డబ్బులు పంపిన అనంతరం, మరిన్ని డబ్బులు చెల్లించాలని కోరడం లేదా ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం వంటి మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కర్నూలు ఎస్పీ జిల్లా ప్రజలు, రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు విషయాలు తెలియజేశారు- గుర్తుతెలియని వ్యక్తులు ఇచ్చే లోన్ ఆఫర్లను నమ్మవద్దు. - లోన్ కోసం ముందుగా వ్యక్తిగత ఖాతాలకు డబ్బులు పంపవద్దు.

- ఓటీపీ , ఎటిఎం పిన్ , సి వి వి , బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పవద్దు.
- అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దు.
- అధికారిక బ్యాంకులు/ప్రభుత్వ సంస్థల ద్వారా మాత్రమే రుణ వివరాలను నిర్ధారించుకోవాలి.

సందేహం వచ్చిన వెంటనే సంబంధిత అధికారులను లేదా బ్యాంకును సంప్రదించాలి. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్లైన్కు కాల్ చేయాలని లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సైబరక్రైమ్ .గవర్నమెంట్ .ఇన్ పోర్టల్ లో లేదా సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని , లేదా జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులను కూడా సంప్రదించాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. మోసానికి గురైన తర్వాత స్పందించడం కంటే, ముందుగానే అప్రమత్తంగా ఉండటం ఎంతో ముఖ్యమని, ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుని జాగ్రత్తగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సూచించారు.

## రాజకీయాలలో ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలి

**జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్ సి బజారన్న**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కూటమి ప్రభుత్వము ఎస్సీలకు రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించాలని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్ సి బజారన్న ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేస్తూ కూటమి ప్రభుత్వంలో బీసీలకు గ్రామస్థాయిలో 34% నగర పరిధి మున్సిపాలిటీ పరిధిలో 33.33% అవకాశం కలిగించాలని అసెంబ్లీలో తీర్మానం చేశారని అలాగే ఎస్సీ ఎస్టీ సామాజిక ప్రజలకు భారత రాజ్యాంగం ప్రకారం విద్యా ఉద్యోగాలలో 15% మాత్రమే అమలు పరుస్తున్నారు. రాజకీయపరంగా కూడా 15% అమలు చేస్తున్నారు. కానీ జనాభా ప్రాతిపదికన రాజకీయాలలో కూడా రాణించడానికి ఎస్సీ, ఎస్టీలకు 30 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగము మరియు ఐఎన్టీయూసీ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఒకవేళ ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ 33% పెంచని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బజారన్న మరియు ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న ఆధ్వర్యంలో ప్రజలకు వివరిస్తూ కచ్చితంగా జరగబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం ఎస్సీ, ఎస్టీలు చెప్తామని ఈ సందర్భంగా బజారన్న ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# రాజకీయ లబ్ధికోసం రైతులను రెచ్చగొడుతున్నారు

**మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండించిన మంత్రి బీసి**

**ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షభావం**

**త్రాగునీటికే తొలిప్రాధాన్యత**

**బనగానపల్లె ఆగష్టు 21నందిపత్రిక** శ్రీశైలం జలాశయం నుండి ఎస్సార్ బీసీకి నీరు వదల లేదంటూ మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యల ను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఖండించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం రాజకీయ లబ్ధి కోసం మాజీ శాసన సభ్యులు రైతులను రెచ్చగొడుతున్నారని ఇది సబబు కాదని అన్నారు ప్రస్తుతం ఉన్న ఎల్ నినో తో తీవ్ర వర్షభావం వల్ల శ్రీశైలం జలాశయం లో ఉన్న నీటిని త్రాగునీటి కోసం గాలేరు నగరి ద్వారా అవుకు జలాశయం లో నిల్వచేస్తున్నట్లు చెప్పారు. ఈ నీటిని ఎస్ఆర్బిసి ద్వారా అవుకు జలాశయానికి పంపడం ద్వారా రైతులు సాగునీటికి వాడడం మరియు తగాదాలు పడడం జరుగుతుందని అందువల్లనే గాలేరు నగరిద్వారా అవుకు రిజర్వాయర్కు పంపుతున్నట్లు చెప్పారు అంతేగాని అవుకు రిజర్వాయర్ లో ఉన్న నీటిని సిమెంట్ ఫ్యాక్టరీలకు అమ్ముకోవడానికి కాదని అయినా సిమెంట్ ఫ్యాక్టరీలకు వెళు తున్న నీరు అతి తక్కువ పరిమాణంలో మాత్రమే ఉందని అయితే మాజీ శాసనసభ్యులు ప్రభుత్వము నీళ్లను ఫ్యాక్టరీలకు అమ్ముకుంటుంది అనడం సబబు కాదన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసము రైతులను రెచ్చగొట్టడం జరిగింది కాదని వాతావరణం లో వచ్చిన మార్పులను రైతులు, మాజీ ఎమ్మెల్యే గుర్తించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎల్ నినో వల్ల రైతులు సైతం వర్షాలపై ఆధారపడి పంటలు వేయొద్దని, కేవలం ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని చెప్పడం జరిగిందని కర్ణాట కలో కురిసిన కొద్దిపాటి వర్షాలతో శ్రీశైలం ప్రాజెక్టుకు ఇన్ఫ్లో రాగా తెలుగు రాష్ట్రాలు వాటిని వినియో గించు కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాగునీటి ఎద్దడిని అర్థం చేసుకోకుండా గురుశిష్యులు అంటూ, స్థానిక శాసన సభ్యులు, మంత్రులు పట్టించుకోవడం లేదంటూ అర్థం పద్ధంలేని విమర్శలు చేస్తున్నారుగత ఏడాది మే నెల చివరి వారం వరకు రైతులు నీళ్లు అవసరం లేదనే వరకు సాగునీరందించాంలి రాజకీయ లబ్ధి కోసం, రైతులను రెచ్చగొట్టేందుకు ఎస్ఆర్బిసి ద్వారా నీళ్లు ఇవ్వడం లేదని విమర్శలు చేస్తున్నారు ఎస్సార్ బీసీ ద్వారా నీళ్లు ఇస్తే స్థానికంగా రైతుల మధ్య వివాదాలకు కారణమయ్యే అవకాశం నెలకొంది ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వ తొలి ప్రాధాన్యత.. అందుకోసం అవుకు రిజర్వాయర్లో ఒక టీఎంసీ వరకు నీటిని తీసుకొచ్చాం తాగునీరు కోసం మిగిలిన ప్రాజెక్టులకు దాదాపు 21 టిఎంసిల నీటిని తరలిస్తున్నము ఎక్కడ నీరు వృధా కాకుండా ఉంటుందనే జి ఎన్ ఎస్ ఎస్ ద్వారా అందిస్తున్నాం.. పరిశ్రమలకు ఇవ్వడం దీని వెనుక ఉద్దేశం ఎంత మాత్రం కాదు అన్నారు ఒకవేళ పరిశ్రమలకు ఇచ్చిన అదే చాలా స్వల్ప మొత్తంలో మాత్రమే సిమెంట్ పరిశ్రమలపై సైతం వేలాది మంది నిరుపేదలు ఆధారపడి జీవిస్తున్న క్రమంలో వాటిని కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం వ్యాపారం కోసం కాదని మాజీ ఎమ్మెల్యే గుర్తించుకోవాలి అవుకు రిజర్వాయర్కు ఒక టీఎంసీ తీసుకురావడం ద్వారా నాలుగు మండలాలకు తాగునీరు అందించవచ్చు రేపు భవిష్యత్తులో వర్షాలు కురిస్తే రైతులకు సాగునీరుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అందిస్తాం. దేశమంతా ఎల్ నినో ప్రభావం ఉంటే.. చంద్రబాబు వస్తే వర్షాలు రావని దుష్ప్రచారం చేస్తున్నారు. గత రెండేళ్లు రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించ్చారు ఈ ఎల్ నినో ప్రభావం కేవలం ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే కాదు.. దేశవ్యాప్తంగా ఉంది.. గతంలో ఐదేళ్లపాటు దద్దనాల ప్రాజెక్టును సర్వనాశనం చేశారు సొంత నిధులు రూ. 30 లక్షలతో తిరిగి పునరుద్ధరించాం.. మళ్లీ రూ. కోటి వెచ్చించి పంపు హౌస్ లు ఏర్పాటు చేశాం నేడు ప్రకృతి సహకరించడం లేదనే విషయాన్ని ప్రజలు రైతులు అర్థం చేసుకోవాలి భవిష్యత్తు తాగునీటి అవసరాల కోసం గోరుకల్లు రిజర్వాయర్ నింపాలని గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.




## కొత్త ఓటరు నమోదు కార్యక్రమం ప్రారంభం

**18 ఏళ్లు పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోండి చివరి తేదీ ఈ నెల 31**



**నంది పత్రిక ఆత్మకూరు..** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలియజేయడం ఏమనగా నియోజకవర్గంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రజలు భారత రాజ్యాంగం కల్పించిన మీ హక్కులను నీవు ఉపయోగించుకుంటూ ప్రజాస్వామ్యాన్ని బలోపితం చేసుకుంటూ నియోజకవర్గం లోని ప్రజలు పార్టీలకతీతంగా మీరు నూతన ఓటును మీకు అందుబాటులో ఉండే స్వర్ణ గ్రామ / స్వర్ణ వార్డు సచివాలయం లేదా మీసేవ లేదా ఎన్ వి ఎస్ పి పోర్టల్ లో నమోదు చేసుకోగలర

**కావాల్సిన పత్రాలు:** ఆధార్ కార్డు , జనన ధృవీకరణ పత్రం / 10వ తరగతి మెమో ( ఎస్ ఎస్ సి) / ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ ( టి సి) 2 పాస్పోర్ట్ సైజు ఫోటోలు , కుటుంబ సభ్యుల్లో ఒకరి ఓటర్ ఐడీ మొదలగు ఐడి ప్రూఫ్స్ తో వెళ్లగలరు

## ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని అన్ని పోలింగ్ కేంద్రాలలో నాలుగు రోజులు ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు..!

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 21 నంది పత్రిక** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ(ఎస్.ఐ.ఆర్.)లో భాగంగా ఈ నెల అనగా ఆగస్టు 22, 23, 29, 30 తేదీల్లో ప్రత్యేక ప్రచార, నమోదు శిబిరాలు నిర్వహించాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు.. ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఈ నాలుగు రోజుల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు అందుబాటులో ఉండనున్నారు. ముసాయిదా ఓటరు జాబితాలు, ఏఎస్డీడీ జాబితాలను పరిశీలించేందుకు, సందేహాలను నివృత్తి చేసేందుకు, అవసరమైన దరఖాస్తులను స్వీకరించేందుకు బిఎల్వోలు లు అందుబాటులో ఉంటారు .ముఖ్యంగా 1819 ఏళ్ల యువ ఓటర్లను పెద్ద సంఖ్యలో నమోదు చేయడంతో పాటు, ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన పౌరులను ఓటర్లుగా చేర్చేందుకు ఈ ప్రత్యేక శిబిరాలను వినియోగించుకోవాలని ఓటర్ నమోదు అధికారి,వారు సూచించారు. అవసరమైన 6, 7, 8, 8ఏ దరఖాస్తు పత్రాలను పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

ప్రత్యేక శిబిరాలపై నియోజకవర్గస్థాయి నుంచి పోలింగ్ కేంద్రాల స్థాయి వరకు విస్తృత ప్రచారం నిర్వహించాలని, ఇందుకోసం ప్రింట్, ఎలక్ట్రానిక్ మాధ్యమాలతో పాటు స్థానికంగా ఇతర ప్రచార మార్గాలను కూడా వినియోగించి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. శిబిరాల నిర్వహణను స్వయంగా పర్యవేక్షించడంతో పాటు, ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రత్యేక శిబిరాల్లో బీఎల్ఓలు గైర్హాజరైతే తీవ్రంగా పరిగణించి సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సివుంటుందన్నారు.

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణలో భాగంగా జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ కాలం కొనసాగుతున్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు.

## పల్లకిలో విహరించిన మహానందీశ్వరుని దంపతులు

**మహానంది ఆగస్టు 21 (నంది పత్రిక):-** మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి శ్రావణ శుక్రవారం సందర్భంగా వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువు దీర్చి,ఆలయ వేద పండితులు, అర్చ కులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. పూజలు అనంతరం ఆలయ ప్రాం గణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు. ఈ పల్లకి ఉత్సవ కార్యక్ర మంలో దేవస్థానం అధికారులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఏపీలో తొలిసారి ఉద్యోగుల ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు.





## మూలపాడు ఏసీఏ స్టేడియంలో ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు .

**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 21 నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా ఉద్యోగుల ప్రీమియర్ లీగ్ (ఎంప్లాయిస్ ప్రీమియర్ లీగ్ ఈపిఎల్) క్రీడా పోటీలకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. క్రీడాకారులు, క్రీడాభిమానులు, అతిథులు, అతిరథ మహారథులకు ఆహ్వానం పలుకుతూ యునైటెడ్ తెలుగు జర్నలిస్ట్స్ అసోసియేషన్ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలోని ఏసీఏ స్టేడియంలో మూడు రోజుల పాటు జరిగే క్రికెట్ లీగ్ పోటీలను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బ్యాటింగ్ చేసి క్రీడా పోటీలను ప్రారంభించి, క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఉద్యోగులు తమ విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను చాటుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, స్నేహభావాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు. వివిధ శాఖలు, సంస్థలకు చెందిన ఉద్యోగులు ఒకే వేదికపై కలసి క్రీడల్లో పాల్గొనడం ద్వారా పరస్పర స్నేహసంబంధాలు మరింత బలపడతాయని తెలిపారు. కొనసాగనున్నాయయునైటెడ్ తెలుగు జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి వినూత్న క్రీడా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉద్యోగుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, క్రీడలకు ప్రోత్సాహం అందించే దిశగా ఈ పోటీలు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఉద్యోగుల ప్రీమియర్ లీగ్ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటుండగా, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను వీక్షించనున్నారు. క్రీడా రంగానికి ప్రోత్సాహం అందించేలా, ఉద్యోగుల్లో ఐక్యతను పెంపొందించేలా ఈ పోటీలు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో యునైటెడ్ తెలుగు జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉద్యోగులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# మూలపాడులో రూ.40 లక్షలతో పశువుల ఆసుపత్రి నిర్మాణం.





## సీఎస్ఆర్ నిధులతో ఆధునిక పశువుల ఆసుపత్రి ఏర్పాటుశంకుస్థాపన చేసిన మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు

**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 21 నంది పత్రిక:** ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలో పశు పోషకులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రూ.40 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న పశువుల ఆసుపత్రి భవన నిర్మాణానికి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గారు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంతో పాటు పశుపోషణపై ఆధారపడి జీవిస్తున్న రైతులు, పాడి రైతులకు పశువుల వైద్యం అత్యంత కీలకమని అన్నారు. పశువులకు సకాలంలో వైద్యం అందకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో మూలపాడులో పశువుల ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సీఎస్ఆర్ నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. నూతన పశువుల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే మూలపాడు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల పశుపోషకులకు కూడా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. పశువులకు వైద్య పరీక్షలు, చికిత్స, అవసరమైన సేవలు స్థానికంగానే అందుబాటులోకి రావడంతో రైతులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గుతాయని ఎమ్మెల్యే తెలిపారు. పశుసంపదను పరిరక్షించడం ద్వారా

రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ఈ ఆసుపత్రి నిర్మాణం మరింత తోడ్పడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పశుపోషకుల సంక్షేమం కోసం అవసరమైన మరిన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, పశుపోషకులు పాల్గొన్నారు.





# శ్రావణ శుక్రవారం సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విశేష పూజలు









**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 21 నంది పత్రిక:** శ్రావణ వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ హైదరాబాదులోని తమ నివాస గృహంలో వరలక్ష్మి దేవి పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆడపడుచులకు తాంబూలాలు అందించి ఆశీస్సులు తీసుకున్నారు. వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆమె కోరుకున్నారు

# ఆటోలపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు

## 21 ఆటోలు గుర్తింపు జరిమానా

## ట్రాఫిక్ నిబంధనలపై డ్రైవర్లకు అవగాహన, కౌన్సెలింగ్

## నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు

## ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్.



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం కర్నూలు నగరంలోని సి. క్యాంప్ ప్రాంతంలో ఆటోలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో 21 ఆటోలను గుర్తించి, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ఆటో డ్రైవర్లకు వాహన బీమా, డ్రైవింగ్ లైసెన్స్, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, వాహనానికి సంబంధించిన అన్ని ధృవపత్రాలను కలిగి ఉండాలని, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

## ఘనంగా శ్రీ కాళికామాత ఆలయంలో వరలక్ష్మీ వ్రతం:





**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 21 నంది పత్రిక** శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా శ్రీ కాళికామాత ఆలయంలో వరలక్ష్మీ వ్రతం, శ్రీ చక్ర కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే వరలక్ష్మీ వ్రతం సందర్భంగా రామాలయం వీధిలో ఉన్న భారతి విద్యా మందిరం పాఠశాలలో వరలక్ష్మీ వ్రతం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భగవద్గీత పారాయణం చేశారు సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ట చేశారు.

## ఘనంగా అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయంలో ఉంజల్ సేవ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 21 నంది పత్రిక** ప్రసిద్ధ ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలశీలో శుక్రవారం నాడు వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమృతవల్లి అమ్మవారికి నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. అహోబిలం ఆలయ ప్రధానార్చకులు కీడంబి వేణుగోపాలన్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారికి ఆలయ ప్రాకారంలో ఉత్సవం అనంతరం రంగ మంటపంలో ఊంజల్ సేవ నిర్వహించి భక్తులకు అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. శ్రావణ శుక్రవారం, వరుస సెలవుల సందర్భంగా ఎగువ, దిగువ అహోబిలం క్షేత్రాలను పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

## ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్ పసుల నరేంద్ర



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 21 నంది పత్రిక:** ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను పరిష్కరించుకొని నియోజకవర్గం మెగా యూత్ ఫోర్స్ కన్వీనర్ పసుల నరేంద్ర ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మూడు రోజుల ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం ఆళ్లగడ్డ గవర్నమెంట్ హాస్పిటల్ లో పేషెంట్లకు బెడ్డు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 22 శనివారం రోజున కేక్ కటింగ్ తో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మెగా యూత్ ఫోర్సు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవ, బావికాడి గురప్ప, భవాని శంకర్, బ్రహ్మేంద్ర కుమార్ , తులసి, కోటి, చైతన్య, సచిన్ తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్ట్ బాల ఓబయ్య ను పరామర్శించిన మేకల. లింగస్వామి..



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 20(నంది పత్రిక):;-** నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో గత వారం రోజులుగా ఊపిరితిత్తుల సమ స్యతో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ బాల ఓబయ్య ను దళిత సంఘాల సీనియర్ నాయకులు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నంద్యాల జిల్లా అధ్యక్షులు మేకల లింగస్వామి శుక్రవారం సాయంత్రం పరామ ర్శించారు. బాల ఓబయ్యకు తన వంతు ఆర్థిక సాయం చేసిన అనంతరం.. మేకల .లింగస్వామి మాట్లాడుతూ.. సీనియర్ జర్నలిస్టు బాల ఓబయ్య ప్రజా సమస్యలపై ఎన్నో కథనాలు ప్రచురించి అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరించారు అన్నారు. అతను పనిచేసిన 30 ఏళ్ల జర్నలిజన్ లో అవినీతికి తావు లేకుండా రియల్ గా పనిచేసిన జర్నలిస్టుల లో ఒకరు బాల ఓబయ్య అని కొనియాడారు. ఆ దేవుని ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నామన్నారు. బాల ఓబయ్యకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. నేడు తోటి పాత్రికేయునికి పాత్రికేయులు అందిస్తున్న సహాయ సహకారాలు మరవలేనన్నారు. ఆయన వెంట నంది పత్రిక జిల్లా బ్యూరో వెంకట్, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ పి గురు రాజాను కలిసిన టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి గోగిశెట్టి నర్సింహారావు



**హైదరాబాద్ బ్యూరో చీఫ్ ఆగస్టు 21 నంది పత్రిక** టిడిపి ఎన్నారై నేషనల్ కమిటీ ఛైర్మన్ గా నియమితులై బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటిసారిగా డాక్టర్ గురు రాజా శుక్రవారం నాడు హైదరాబాద్ చేరుకున్నారు ఈ సందర్భంగా హైదరాబాద్ విమానాశ్రయం చేరుకున్న ఆయనకు టిడిపి సీనియర్ మాజీ రాష్ట్ర కార్యదర్శి పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గ అబ్జర్వర్ గోగి శెట్టి నరసింహారావు పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపి ఘన స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ గురు రాజాతో కలిసి ఆయన నివాసానికి చేరుకున్నారు. అనంతరం వారు ఇరువురు ప్రస్తుతఏపీ రాష్ట్ర రాజకీయాలు తదితర అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు.

# హత్య కేసులో 105 ఏళ్ల వృద్ధుడికి ఊరట జీవిత ఖైదును రద్దు చేసిన సుప్రం కోర్టు

హత్యకేసులో జీవిత ఖైదు శిక్ష పడిన 105 ఏళ్ల వృద్ధుడికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. మిగిలిన శిక్షా కాలాన్ని రద్దు చేస్తూ శుక్రవారం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఆ వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌లోని మల్ద జిల్లాకు చెందిన రసిక్ చంద్ర మొండల్ 1920లో జన్మించారు. 1988లో మర్డర్ కేసులో ఆయన జైలు పాలయ్యారు. 1994లో కోర్టు అతడిని దోషిగా తేల్చి జీవిత ఖైదు విధించింది. తనకు పడ్డ శిక్షను సవాల్ చేస్తూ మొండల్ 2018లో కోల్‌కతా హైకోర్టులో పిటిషన్ వేశారు. హైకోర్టు ఆయన పిటిషన్‌ను కొట్టేసింది. తర్వాత అపెక్స్ కోర్టుకు వెళ్లగా.. అక్కడ కూడా మొండల్‌కు నిరాశే ఎదురైంది. దీంతో మొండల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వయసును దృష్టిలో ఉంచుకుని శిక్షా కాలం ముగియటానికంటే ముందే తనను రిలీజ్ చేయాలంటూ ఆయన పిటిషన్ వేశారు. ఈ

పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు 2024 నవంబర్ 29వ తేదీన మొండల్‌కు మధ్యంతర బెయిల్ మంజూర్ చేసింది. శుక్రవారం మరోసారి సుప్రీంకోర్టులో మొండల్ పిటిషన్‌పై విచారణ జరిగింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వీ మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం పిటిషన్‌పై విచారణ జరిపింది. పిటిషనర్ వయసును దృష్టిలో ఉంచుకుని కేసును ముగిస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. మిగిలిన శిక్షాకాలాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సుప్రీంకోర్టు తీర్పుతో 105 ఏళ్ల వయసులో రసిక్ చంద్ర మొండల్ జీవిత ఖైదు నుంచి విముక్తి పొందారు.

# మూలపాడులో 'ఇంటింటికీ తెలుగుదేశం'

## ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**విజయవాడ బ్యూరో చీఫ్, ఆగస్టు 21 నంది పత్రిక:** ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడు గ్రామం లో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొని గ్రామంలోని ప్రజలను నేరుగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పింఛన్లు, మహిళా సంక్షేమ పథకాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలు, విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకోవడం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులకు చేరవేయడం 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ - 37 ఫిర్యాదులు + తహాశీల్దార్ పై ఆగ్రహం

## నూజివీడు మంత్రి కార్యాలయంలో ప్రజా దర్బార్ కు విశేష స్పందనలి చచచ చాట్రాయి మండల తహాశీల్దార్ పై ఆగ్రహం - రెవెన్యూ మంత్రికి ఫిర్యాదు చేసిన మంత్రి కొలుసు పార్థసారథి

**ఏలూరు బ్యూరో చీఫ్ ఆగస్టు21 నంది పత్రిక** నూజివీడులోని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిలి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్ (పి జి ఆర్ ఎస్) కు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ ప్రజా దర్బార్ లో మొత్తం 37 ఫిర్యాదులు రాగా, వాటిలో ముఖ్యమైనవి:ల్యాండ్ సర్వే, సెటిల్మెంట్ ఫిర్యాదులు : 18

- పంచాయతీరాజ్ - డ్రైనేజీ & సి సి రోడ్లు : 2
- విద్యుత్ సమస్యలు : 2
- పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సమస్యలు : 2
- రేషన్ కార్డు : 01
- క్రైమ్ : 01
- =&దీ రోడ్డు : 01
- మున్సిపల్ జజ రోడ్డు సమస్య : 01
- తల్లికి వందనం అందలేదని ఫిర్యాదు : 01
- మిర్జాపురం సి సి రోడ్డు : 01

అందిన ఫిర్యాదులపై వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని మంత్రివర్యులు ఆదేశించారు. తహాశీల్దార్ పై ఆగ్రహం -

**రెవెన్యూ మంత్రికి ఫిర్యాదు:**

ప్రజా దర్బార్ లో ముసునూరు మండలానికి చెందిన రెవెన్యూ సమస్యలపై విచారించడానికి రెవెన్యూ అధికారులను పిలవగా ఎవరూ అందుబాటులో లేకపోవడంతో చాట్రాయి మండల తహాశీల్దార్ పై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పి జి ఆర్ ఎస్ కు కు రెవెన్యూ అధికారులు గత 2 సంవత్సరాలుగా గైర్హాజరులి అవుతున్నారని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ వెంటనే ఆ తహాశీల్దార్ ను తొలగించి వేరే అధికారిని నియమించాలని రాష్ట్ర రెవెన్యూమంత్రికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

**ప్రధాన ఫిర్యాదులు:** వలసపల్లి రైతుల సమస్య:లి ముసునూరు మండలం వలసపల్లిలి గ్రామానికి చెందిన సుమారు 22 మంది రైతులు 20 ఏళ్ల క్రితం వేరే రైతు వద్ద పొలాలు కొనుగోలు చేయగా, వాటిపై రుణాలు తీసుకున్నారని, ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఇవ్వడం లేదని రెవెన్యూ అధికారులు చెబుతున్నారని వెంకాయమ్మ, సౌదామని, రాధమ్మ తదితరులు ఫిర్యాదు చేశారు.

దీనిపై మంత్రి డాక్యుమెంట్లను పరిశీలించి, 2004లో రాజ కులాలకు సంబంధించిన రుణాలను ప్రభుత్వం రద్దు చేస్తూ ఉత్తర్వులుఇచ్చినందున తిరిగి డాక్యుమెంట్స్ రైతులకు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.



మున్సిపల్ సమస్య:లి నూజివీడు పట్టణం 25వ వార్డుకులి చెందిన వెంకటేశ్వరరావులి తమ వార్డులో లైటింగ్, త్రాగునీరు, సి సి రోడ్లు లేవని ఫిర్యాదు చేయగా వెంటనే మున్సిపల్ కమిషనర్ కు సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ముసునూరు మండలం లి సూరేపల్లిలి గ్రామానికి చెందిన గుండ్రు వెంకట్రావులి మరియు 20 మంది రైతులు గత 20 సంవత్సరాలుగా తమ 50 ఎకరాల పొలాలకు వెళ్లడానికి దారి లేక ఇబ్బంది పడుతున్నామని, డొంకను, పోరంబోకు డొంకను తొలగించి దారి ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే రెవెన్యూ, ఇతర అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, తహాశీల్దార్లు, ఇతర మండల అధికారులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కైకలూరు పట్టణంలో సుడిగాలి పర్యటించిన ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్

## డ్రైనేజి మరియు పారిశుధ్యంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కామినేని



**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 21 నంది పత్రిక** గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ ఛైర్మన్, కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఎన్డీఏ నాయకులు మరియు అధికారులతో కలిసి స్వచ్ఛ కైకలూరులో భాగంగా కైకలూరు పట్టణంలో 20 వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా కామినేని ప్రజల వద్దకు వెళ్తు నేరుగా వారి యొక్క సమస్యలు మరియు ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పారిశుధ్యం, డ్రైనేజి మరియు త్రాగునీరు సమస్యలపై అసంతృప్తి వ్యక్తం చేసి సత్వరం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దీనికి కైకలూరు పట్టణంలో ఉన్న 5 సచివాలయాల సిబ్బంది సమస్యలపై కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛత ఒక్క అధికారులతోనే సాధ్యం కాదని ప్రజలు కూడా సహకరించాలని తెలిపారు. నాయకులు కమిటీల వారిగా ఏర్పడి ఒక్కో ప్రాంతానికి ఒక్కో కమిటీ ఉండాలని ఆ ప్రాంతం స్వచ్ఛత ఆ కమిటీ సభ్యులు చూసుకోవాలని అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలను భాగస్వామ్యం చేసుకుంటు అభివృద్ధి కార్యక్రమాలు పాలు పంచుకోవాలని అన్నారు. అనంతరం కైకలూరు పట్టణంలో అసాంఘిక శక్తులు పెరగకుండా పోలీస్ వారికీ ఉపయోగపడే విధంగా నిఘా కొరకు దాతలు ఆర్థిక సహకారంతో 2 లక్షలు రూపాయలు సీసీ కెమెరా ల కోసం టౌన్ సీఐ రామకృష్ణ ఎమ్మెల్యే చేతులు మీదుగా అందజేశారు. దాతల వివరాలు

ఎలకాటూరి రవీంద్రబాబు (ఐస్ రవి) రూ. 1,00,000/- లు,

బాలేశ్వర ప్రసాద్ రూ. 50,000/- లు

కూనపరాజు రంగరాజు (గోపవరం రంగా) రూ. 50,000/- లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసనసమండలి భ్యులు కమ్మిలి విఠల్ రావు ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రియాంక బెటర్ ఛాయిస్

పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తీరును గమనిస్తే..ప్రతిపక్షాలు సభను స్తంభించడం మినహా చేసిందేమీ లేదు. లోపలా, బయటా ప్రియాంక తీరు ఆశాజనకంగా ఉంది. ఆమె సపందర్భోచితంగా మాట్లాడుతున్నారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ గలుగు తున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగలరని భావించవచ్చు. పార్మలెంటులో సమస్యలపై ఆమె అవగాహనతో మాట్లాడుతున్నారు. ఎందుకంటే రాహుల్ కేవలం మోడీ లక్ష్యంగా చేస్తున్న విమర్శలు పెద్దగా ఆకట్టుకోలేక పోతున్నాయి. మోడీని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పుపట్టడమే పెద్ద తప్పు. లోక్‌సభలో అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. గత సమావేవాల్లో వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించండ లేదు. డీ లిమిటేషన్‌పై మళ్లీ పార్లమెంట్ పెడితే ప్రియాంకను ముందు పెట్టడం మంచిది. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం చేయగలదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధం ఆకట్టుకుంది. కేవలం ఆర్ఎస్ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరగాలి. సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి.

రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది విపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు. డీ లిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లులో ఆమెను ముందు నిలబెడితే మంచిది.

# ఈనెల 24న ఏలూరులో భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ పర్యటన



**ఏలూరు బ్యూరో చీఫ్,ఆగష్టు, 21 నంది పత్రిక :** భారత ఉప రాష్ట్రపతి సి. పి . రాధాకృష్ణన్ ఈనెల 24వ తేదీన ఏలూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నెల 24వ తేదీ ఉదయం 7. 15 ని.లకు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి 9. 35 ని.లకు గన్నవరం చేరుకుంటారు. 9. 45 ని.లకు గన్నవరం నుండి రోడ్డు మార్గాన బయలుదేరి, 10. 45 ని.లకు ముసునూరు లోని గౌర్మెట్ పాప్‌కార్నికా ఫ్యాక్టరీ కి చేరుకుంటారు. మధ్యాహ్నం 12. 15 ని.ల వరకు నూతన పాప్‌కార్న్ సీడ్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. రైతులను సన్మానిస్తారు. అనంతరం 12. 35 ని.లకు ముసునూరు నుండి రోడ్డుమార్గాన గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరి వెళతారు.

# సుస్మిత వ్యాఖ్యలపై ఎందుకు స్పందించరు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సుస్మిత వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని, అది పూర్తిగా ఆమె సొంత అభిప్రాయమంటూ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు బాలు నాయక్, నాయిని రాజేందర్ రెడ్డి స్పందిస్తూ.. కొండా సురేఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని అన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మామూలే అని.. సొంత పార్టీ వాళ్లు విమర్శలు చేస్తే ఎలా అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎత్తిన జెండాను దించకుండా పార్టీని అధికారంలోకి తెచ్చింది రేవంత్ అని.. ఆయనపైన విమర్శలు చేయడమేంటని ప్రశ్నించారు. సుస్మిత వ్యాఖ్యలపై కొండా సురేఖ స్పందించాలని డిమాండ్ చేశారు. కష్టపడుతున్న సీఎంపై బండలేస్తారా అంటూ మండిపడ్డారు. సొంత పార్టీ నేతలే సీఎంపై విమర్శలు చేయడం బాధాకరమని ఐలయ్య అన్నారు. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు. కొండా సురేఖ భాష.. పార్టీని ఇబ్బంది పెడుతోందని.. సమంత విషయంలో కూడా ఇలాగే మాట్లాడారని మండిపడ్డారు. 'మీ తప్పుడు భాషకు సీఎం మూల్యం చెప్పించాలా? మీ ఎంట్టంల్ల÷న్మెంట్ కోసం పార్టీ బలి కావాలా? అధికారంలోకి రావడానికి రేవంత్ చెమట చుక్కలు త్యాగం చేశారు. ముఖ్యమంత్రిని వీక్ చేయాలనే కుట్ర చేస్తున్నారు. పార్టీలో జరుగుతున్న వ్యవహారంపై స్పందిస్తున్నాం. సీఎంపై ఎవరు తప్పుగా మాట్లాడినా చర్యలు తీసుకోవాలి. సీఎం నిర్ణయాలను తప్పు పట్టడం దుర్మార్గం. ఆయన నిర్ణయాలు తప్పు పట్టేవాళ్లు పార్టీలో ఉండాల్సిన అవసరం లేదు. సొంత పార్టీ నేతలు ప్రతిపక్షాలకు గొంతు ఇస్తున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారిన వారిని పక్కన పెట్టాలి. పార్టీ వేదికలపై మాట్లాడాల్సిన విషయాలను బహిరంగంగా మాట్లాడతారా? మైక్ దొరికితే ఊగిపోతారా? సీఎంపై అసత్య ఆరోపణలు చేసినా, ఏకవచనంతో మాట్లాడితే ఊరుకోం' అని హెచ్చరించారు. పార్టీకి వ్యతిరేకంగా రాజ్‌గోపాల్ రెడ్డి మాట్లాడినా, బాలు నాయక్ మాట్లాడినా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. షోకాజ్ నోటీసులు ఇచ్చి అయిపోయిందని అనుకోవద్దని.. కులం, హోదాలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల కుట్రను సొంత పార్టీ వాళ్లు అమలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌ను బలహీన పర్చాలని చూస్తున్నారని, పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి కారణం రేవంత్ అని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని బాలు నాయక్ ధీమా వ్యక్తం చేశారు.

# కడప ఎంపి అవినాశ్ రెడ్డి ఇంట్లో 24 లక్షలు సీజ్

కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసంలో లెక్క చూపని రూ.24 లక్షలు సీజ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రకటించింది. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శుక్రవారం అధికారిక ప్రకటన చేసింది. ఎంపీ నివాసంలో రెండు బ్యాంక్ లాకర్ల తాళాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపింది. నెల రోజుల ముందే వివేకా హత్యకు కుట్ర జరిగిందని దస్తగిరి వెల్లడించారని గుర్తు చేసింది. హత్య కోసం దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి రూ.40 కోట్లు ఆఫర్ చేశారని పేర్కొంది. రూ.40 కోట్లలో వాటాగా రూ.5 కోట్లు.. దస్తగిరికి ఇస్తానని ఎర్ర గంగిరెడ్డి ప్రలోభపెట్టారని ఈడీ చెప్పింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com